జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 309 విశాఖపట్నం గురువారం 06 జులై 2023 8 పేజీలు వెల : 5.00

## మోడీ ప్రభుత్వంపై విరుచుకుపడిన ఖర్గే



న్యూఢిల్లీ : మోడీ ప్రభుత్వంపై బుధవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విరుచుకుపడ్డారు. మోడీ ప్రభుత్వపు డొల్ల వాగ్దానాలను ప్రజలు విశ్వసించరని, వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం తుడిచిపెట్టుకుపోతుందని మండిపడ్డారు. ఒకవైపు కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతుండగా, మరోవైపు దేశంలో నిరుద్యోగం రేటు 8.45 శాతానికి చేరిందని అన్నారు. మోడీ ప్రభుత్వపు లూటీ కారణంగా ద్రవ్యోల్బణం, నిరుద్యోగం రెండూ కూడా రోజురోజుకీ పెరుగుతూనే ఉన్నాయని, కానీ బిజెపి అధికార దురాశలో మునిగిపోయిందని ధ్వజమెత్తారు. గ్రామాల్లో నిరుద్యోగం రేటు 8.73 శాతంగా ఉందని అన్నారు. గ్రామాల్లో ఎంజిఎన్ఆర్ఇజిఎకి డిమాండ్ అధికంగా ఉన్నప్పటికీ.. పనులు లేవని అన్నారు. గ్రామీణ ప్రజల వేతనాల రేటు కూడా తగ్గిందని అన్నారు."మోడీ గారు.. ఎన్నికల ముందు మీరు 'అచ్ఛేదిన్, అమృత్ కాల్' వంటి బూటకపు ప్రకటనల సాయంతో మీ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటున్న సంగతి ప్రజలు గ్రహించారు. ఈ ఎన్నికల్లో అవి సాగవు. బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయడం ద్వారా ప్రజలు మీ డొల్ల వాగ్దానాలకు తగిన సమాధానం చెప్తారు" అని అన్నారు.కూరగాయల ధరలతో పాటు అత్యవసరమైన ఆహార పదార్థాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని మంగళవారం కాంగ్రెస్ విమర్శించిన సంగతి తెలిసిందే. ధరలను అదుపులోకి తీసుకువచ్చేందుకు మోడీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.



**నరసరావుపేటకు చేరువలో మాయాజాలం ప్రదర్శించిన ఓ ప్రముఖ స్కూల్ బస్సు యాక్సిడెంట్ ఉదంతం**

(వివరాలు 2లో..)

## మోడీ, అమిత్ షాలతో జగన్ భేటి..



ఢిల్లీ: ఢిల్లీ పర్యటనలో ఉన్న ఎపి ముఖ్యమంత్రి జగన్ నేడు ప్రధాని మోడీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షాలతో భేటి అయ్యారు. ముందుగా జగన్ మధ్యాహ్నం అమిత్ షాను ఆయన ఛాంబర్ లో కలిశారు.. వారిద్దరు 45 నిమషాల పాటు చర్చలు జరిపారు.. ముఖ్యంగా విభజన హామీలపై చర్చలు జరిపినట్లు సమచారం .%. ఆ తర్వాత ప్రధాని మోడీతో జగన్ సమావేశమయ్యారు.. ఈ ఇద్దరు 25 నిమిషాల పాటు వివిధ అంశాలపై చర్చలు జరిపారు.. ఎపికి రావాలసిన బకాయిలతో పాటు ఆర్థిక సహకారం, విభజన హామీలు తదితర అంశాలను మోడీ దృష్టికి తెచ్చారు జగన్ .. వాటన్నింటికి మోడీ సానుకూలంగా స్పందించారని వైసిపి వర్గాలు చెబుతున్నాయి..

## ఏపీ పాలిటిక్స్ వైపు మల్లాడి కృష్ణారావు..!

### విశాఖలో బీసీ సంఘాలతో కీలక సమావేశం వెనుక..



విశాఖపట్నం: మల్లాడి కృష్ణారావు.. యానాం అసెంబ్లీ నియోజకవర్గం వేదికగా పాండిచ్చేరి రాష్ట్ర రాజకీయాల్లో మూడు దశాబ్దాలుగా కీలకమైన నేతగా ఉంటున్నారు. మల్లాది కృష్ణారావు ఆంధ్రప్రదేశ్ తో కూడా అదే తరహా రాజకీయ సంబంధాల్ని కలిగి ఉన్న విషయం అందరికి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ దగ్గర 30 చ.కి.మీ. విస్తీర్ణం ఉన్న ఈ కేంద్రపాలిత ప్రాంతం యానాం పేరుకు పుదుచ్చేరి రాష్టం అయినా మాట్లాడేదంతా తెలుగు భాషనే. యానాం వార్తలు మన తూర్పుగోదావరి జిల్లా పేపర్లలోనే వస్తాయి. యానాంకు ఆ రాష్ట్ర రాజధాని పాండిచ్చేరి 870 కి.మీ. దూరంలో తమిళనాడులో ఉంది. యానాం 1954 దాకా భారతదేశంలోని ఫ్రెంచ్ కాలనీగా ఉంది. ప్రస్తుతం పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతంలో భాగం. 1954లో విమోచనం చెంది, స్వతంత్ర భారతావనిలో విలీనం చెందినా 1956 లో భాషా ప్రాతిపదికన తెలుగు రాష్ట్రంలో కలవలేదు. దాంతో అది పాండిచ్చేరి లో అలా ఉందిపోవాల్సి వచ్చింది. గతంలో కాకినాడ మునిసిపల్ కౌన్సిల్ కూడా యానాన్ని గ్రేటర్ కాకినాడలో కలపాలని తీర్మానం చేసింది. 870 కిలోమీటర్ల దూరంలోని రాజధాని తమిళ పుదుచ్చేరికి కంటే యానాం ప్రజల ప్రయాణం కాకినాడ కేంద్రం గానీ జరుగుతుంతుంది. అలాంటి యానాంలో ఉన్నది కేవలం 55 వేలు ఓట్లు అయినా గత 70 ఏళ్లలో దాదాపు 60 యేళ్లు ఇద్దరే ఎమ్మెల్యేలు గా ఉండే వారు. వారిలో మల్లాడి కృష్ణా రావు ఒకరు. 1996 నుంచి 2021 వరకు 25 సంవత్సరాలు ఏకచకాధిపత్యంగా ఐదు సార్లు వరుసగా ఎమ్మెల్యే గా, 2006 నుంచి పర్యాటక, స్థానిక పరిపాలన, పౌర విమానయానం, గ్రామీణాభివృద్ధి, జిల్లా, గ్రామీణాభివృద్ధి శాఖలను, 2008 లో రెండవసారి రెవెన్యూ, ఎక్సైజ్, ఫిషరీస్, పర్యాటకం, పౌర విమానయాన మంత్రిగా చేశారు. 2016–2021 కాలంలో పుదుచ్చేరి వైద్యశాఖ మంత్రిగా పనిచేసారు. **(మిగతా 2లో..)**

### భీమవరం నుంచి మళ్లీ పోటీకి...

## సై అంటున్న పవన్..



పశ్చిమ గోదావరి జిల్లా: సిఎం..సిఎం అని అరిస్తే నేను ముఖ్యమంత్రిని కాలేను.. మీరంతా నాకు ఓట్లు వేసి గెలిపించాలి.. ఇది జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నోట ఇటీవల సభల్లో తరుచుగా వినిపిస్తున్న మాట. అయితే సిఎం కావడం అటుంచితే అసలు పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా కూడా గెలవలేరన్నది ఆయన్ని వ్యతిరేకిస్తున్న వైసీపీ నేతల నుంచి వస్తున్నమాట. అయితే ఈసారి తన గెలుపును ఎవరు ఆపలేరు.. జనసేన అసెంబ్లీ లో అడుగు పెట్టటం ఖాయం అని ఇటీవల తన వారాహి యాత్ర సందర్భంగా శపథం చేసిన పవన్ కళ్యాణ్.. తన మొత్తం 15 రోజుల పర్యటన లో నాలుగు రోజుల పాటు భీమవరంలోనే బస చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తొలుత అనారోగ్యంగా ఉందని , 102 డిగ్రీల జ్వరంతో ఆయన బాధపడుతున్నారని జనసేన నేతలు ఈ సందర్భంగా బయటకు చెప్పారు. అయితే ఇదే సందర్భంలో వివిధ వర్గాల ప్రజలను కలుసుకోవటం పక్కన పెడితే " బ్రో " సినిమా టీజర్ కు అయన డబ్బింగ్ చెప్పటం అయనకు భీమవరంలో ప్రధాన ప్రత్యర్థి అయిన గ్రంధి శ్రీనివాస్ కు ఆయుధంగా మారింది. ఇది రాజకీయపరమైన విమర్శగా పక్కన పెట్టినా.. పవన్ కళ్యాణ్ అసలు ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే విషయంపై పార్టీ నేతలకు క్లారిటీ వచ్చేసిందన్నది ఇపుడు భీమవరం కేంద్రంగా బయట జరుగుతున్న ప్రచారం. **(మిగతా 2లో..)**

## కాషాయ పార్టీ దళిత, గిరిజన వ్యతిరేక వైఖరి బయటపడింది : రాహుల్



భోపాల్ : మధ్యప్రదేశ్‌లో బీజేపీ నేతగా చెబుతున్న వ్యక్తి ఓ గిరిజన కూలీపై మూత్రం పోసిన ఘటనను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కాషాయ పార్టీపై విమర్శలు గుప్పించారు. దళితులు, గిరిజనుల పట్ల బీజేపీ విద్వేషం ఈ అమానవీయ చర్యతో బయటపడిందని రాహుల్ బుధవారం ట్వీట్ చేశారు. కాషాయ పార్టీ నిజస్వరూపం ఈ ఉదంతంతో తేటతెల్లమైందని అన్నారు.గిరిజన సోదరసోదరీమణులపై బీజేపీ పాలనలో వేధింపులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీ నేత చేసిన అమానవీయ నేరంతో మానవ సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సి వచ్చిందని అన్నారు. ఇది అమానవీయ ఘటనని ప్రియాంక గాంధీ అభివర్ణిస్తూ కాషాయ పార్టీపై మండిపడ్డారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ఎమ్మెల్యేకు సన్నిహితుడైన వ్యక్తి గిరిజన కూలీపై నేరానికి పాల్పడిన ఘటన సిగ్గుచేటని ఆమె పేర్కొన్నారు.రాష్ట్రంలో బీజేపీ 18 ఏండ్ల పాలనలో గిరిజనులపై వేధింపులకు సంబంధించి ఏకంగా 30,400 కేసులు వెలుగుచూశాయని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. బీజేపీ పాలనలో గిరిజనుల అభ్యున్నతిపై కేవలం మాటలు చెబుతుంటారని చేతల్లో శూన్యమని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లోని సిధి జిల్లాలో ప్రవేశ్ శుక్లా అనే వ్యక్తి గిరిజన కూలీపై మూత్రం పోస్తూ కెమెరాకు చిక్కిన ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది.

## కేసు తర్వాత కేసు..

### మోదీ సర్కార్‌పై నిప్పులు చెరిగిన లాలూ..!



ఢిల్లీ: కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వంపై ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ నిప్పులు చెరిగారు. ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్ కేసులో తనతోనాటు తన భార్య రబ్రీ దేవి, బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ తదితరులపై సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసిన రెండు రోజుల తర్వాత లాలూ ప్రసాద్ యాదవ్ బుధవారం స్పందించారు. రైల్వేశాఖ మంత్రిగా అవినీతికి పాల్పడ్డారని లాలూ ప్రసాద్ యాదవ్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఆర్జేడీ 27వ వార్షికోత్సవ వేడుకల ప్రారంభోత్సవంలో లాలూ మాట్లాడుతూ ఒక కేసు తర్వాత మరొక కేసు తనపైనా, తన కుటుంబ సభ్యులపై పెడుతున్నారన్నారు.బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాల్లో ఐక్యత తేవడానికి బీహార్ సీఎం నితీశ్ కుమార్ చేస్తున్న ప్రయత్నాలను లాలూ ప్రసాద్ యాదవ్ ప్రశంసించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఓటమి ఖాయం అని అంచనా వేశారు. ముందుగా జరిగే పరిణామాలను కర్ణాటక తెలియచెప్పింది అని లాలూ చెప్పారు. దక్షిణాది రాష్ట్రంలో బీజేపీ అధికారానికి దూరమైందని, ఇప్పటికీ బీజేపీ బేరసారాలకు పాల్పడుతుందని పరోక్షంగా మహారాష్ట్ర పరిణామాలను గుర్తు చేశారు.విపక్షాల మధ్య ఐక్యతకు బీహార్‌లో మహాఘట్‌బంధన్ మంచి ఉదాహరణ. అంబేద్కర్ వారసత్వంగా వచ్చిన రిజర్వేషన్లను తొలగించడానికి ప్రయత్నిస్తున్న మతతత్వానికి వ్యతిరేకంగా మనమంతా ధృడంగా పోరాడాల్సిన అవసరం ఉంది అని లాలూ పేర్కొన్నారు. 2004–09 మధ్య కాలంలో రైల్వేశాఖ మంత్రిగా లాలూ పని చేసినప్పుడు మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ ప్రాంతంలో గ్రూప్–డీ ఉద్యోగ నియామకాల్లో అవినీతికి పాల్పడ్డారని సీబీఐ అభియోగం. ఉద్యోగాలు పొందిన వారి నుంచి లాలూ కుటుంబం, సన్నిహితులు భూమి గిఫ్ట్‌గా పొందారని ఆరోపణలు ఉన్నాయి.



## ఏపీ పాలిటిక్స్ వైపు మల్లాడి కృష్ణారావు..!

(మొదటి పేజీ తరువాయి)

**మల్లాడి రాజకీయ ప్రస్థానం..**

రాజకీయాల్లోకి రాకముందు సామాజిక కార్యకర్తగా విశేషమైన నేపథ్యం మల్లాడికి ఉంది. యానాం సమస్యల పరిష్కారం కోసం అంటూ 1994 లో యానాం నుంచి పాండిచ్చేరి కి 870 కిలోమీటర్ల దూరాన్ని వందలాది మంది కార్యకర్తల తో ఐదు రోజుల్లో నడిచి వెళ్ళి సంచలనం సృష్టించిన నేతగా పేరుంది. అలాగే ఓల్డ్ ఏజ్ హెూం, బ్లడ్, ఐ బ్యాంక్ ల ఏర్పాటు, పేదలకు తన సొంత స్థలం లో పలు కాలనీ లు నిర్మించిన నేతగా కూడా చెబుతుంటారు. అలాంటి నేత ఆ రాష్ట్ర హెూం మంత్రిగా ఉంటూనే 2021 లో తాను యానాం నుంచి పోటీ చేయనంటూ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సమక్షంలో ప్రకటించి సంచలనం సృష్టించాడు. 2020 లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం భారీ ఎత్తున 56 బీ సీ కార్పొరేషన్ లను ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అతిథిగా హాజరైన మల్లాడి.. అదే వేదికపై యానాం నుంచి ఇక పోటీ చేయనని ప్రకటించడం అప్పట్లో సంచలనం అయింది. ఈ విషయం ఇంకా మా పాండిచ్చేరి రాష్ట్ర సీఎం కు చెప్పలేదు మీ ముఖ్యమంత్రి సమక్షంలో చెప్తున్నాను అంటూ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెద్ద చర్చకే దారి తీశాయి. అనంతరం అక్కడ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ రంగస్వామిని నిలబెట్టి మద్దతు ఇచ్చారు కానీ అక్కడ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలబడ్డ గొల్లపల్లి అశోక్ శ్రీనివాస్ గెలవడం, ఆ తర్వాతా పాండిచ్చేరి రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ అధికార ప్రతినిధి గా యానాం లో ఆయన రాజకీయ ప్రయాణం సాగిస్తూనే ఉన్నారు.

**వైఎస్సార్‌తో సాన్నిహిత్యం..**

అదే సమయంలో యానాం లో మంత్రిగా ఉన్నా అప్పటి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తో సన్నిహితుడిగా ముద్రపడ్డ మల్లాడి కృష్ణా రావు ఆయన తర్వాతా జగన్ తోనూ సన్నిహిత, రాజకీయ సంబంధాలను సాగిస్తూ వస్తున్నారు. ముఖ్యంగా ఈస్ట్ గోదావరి జిల్లా ముమ్మిడివరం తో పాటు పలు మత్స్యకార ఓటర్లు ఎక్కువగా ఉండే నియోజకవర్గాలలో ఆయన అప్పట్లో వైఎస్ కు అనుకూలంగా, ప్రస్తుతం వైసీపీ కు అనుకూలంగా ప్రచారం కూడా చేస్తూఉంటారనిప్రచారం ఉంది.

## నరసరావుపేటకు చేరువలో మాయాజాలం ప్రదర్శించిన ఓ ప్రముఖ స్కూల్ బస్సు యాక్సిడెంట్ ఉదంతం







పల్నాడు జిల్లా : ప్రజాపాలన (క్రైమ్ బ్యూరో ప్రతినిధి):పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట మండలంలోని నరసరావుపేటకు అతి సమీపంలో గల పమిడిమర్రు గ్రామ పరిధిలో స్కూల్ బస్సు బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నరసరావుపేట పట్టణానికి సంబంధించిన ఆక్స్ ఫర్డ్ స్కూల్ బస్సు యాక్సిడెంట్ కు గురై పిల్లలు బస్సులో ఉండగానే బోల్తా పడి కాలవలో పడిన సంఘటన, బస్సు సీటింగ్ పర్మిషన్ మించి బస్సులో పిల్లలను ఎక్కించి సర్వీస్ చేస్తున్న విధానం, రూల్స్ కు విరుద్ధంగా బస్సు నడుపుతున్నట్లుగా సమాచారం తెలియ వచ్చింది. సదరు పమిడిమర్రు గ్రామస్తులతో, పమిడిమర్రు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ బస్సులో 80 మంది పైచిలుకుగా పిల్లలు ఉన్నట్లుగా, 20 మందికి గాయాలైనట్లుగా, ఒక పేరెంటుకు దంతాలు విరిగినట్లుగా ఒక బాబుకు కాళ్లు విరిగినట్లుగా మరి కొంతమందికి గాయాలైనట్లుగా అంతేకాక చిన్న చిన్న గాయాలు ఉన్న వారిని ఇంటికి తరలించినట్లుగా తెలియజేశారు. సదరు సంఘటనపై ఆరా తీయగా సంబంధించిన రవాణా శాఖ అధికారులు గానీ, పోలీసు అధికారులు కానీ, రెవెన్యూ అధికారులు కానీ, విద్యాశాఖ అధికారులు కానీ, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు గానీ, సంబంధిత సంఘటనపై చర్యలు తీసుకున్నట్లు ఎటువంటి సమాచారం లేదని ఇంత పెద్ద సంఘటన జరిగినా కూడా ఏ ఒక్కరూ కూడా సంఘటనా స్థలికి చేరుకుని సంబంధిత డ్రైవర్ను గానీ బస్సును గాని పోలీస్ స్టేషన్కు తరలించే ప్రయత్నం గానీ దీనిపై దర్యాప్తుకు సంబంధించిన ఏ ఒక్క కార్యక్రమం కూడా జరగలేదు అని సంబంధిత సంఘటనను చూసిన గ్రామస్తులు, బాటసారులు, కూలీలు వాపోతున్నారు. సంబంధిత సంఘటన జరిగిన వెంటనే నరసరావుపేట నగరంలో ఉన్న స్కూలు కాలేజ్ యాజమాన్యాల వారుహొ రెండు ప్రోక్లైన్లతో సంబంధిత బస్సును పైకి తీసి తీసుకువెళ్లినట్లుగా సమాచారం. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకునే నిమిత్తం చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు, పోలీస్ డిపార్ట్మెంట్ వారు, రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు,హొ బస్సును కేసు రిజిస్టర్ చేయకుండా అక్కడ నుంచి తీసే అధికారం ఎవరికి ఉన్నదని ప్రజలు చర్చించుకుంటున్నారు. కేసు రిజిస్టర్ చేయకుండా బస్సును తీశారు అంటే దీనికి సంబంధించి సదరు ఉన్నతాధికారులు ఏమి చేస్తున్నారని. వారి యొక్క నిస్సహాయతకు కారణాలేమి? అని ఈ యొక్క ఘటనకు సంబంధించి హ్యూమన్ రైట్స్ కమిషన్ వారు కలుగజేసుకుని తగిన చర్యలు నిమిత్తం చర్యలు తీసుకొనగలరని పమిడిమర్రు గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు వారి యొక్క ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు.

## "ప్రాధాన్యతా భవన నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్



మచిలీపట్నం : జులై 06, ప్రజాపాలన :ప్రాధాన్యతా భవన నిర్మాణాలైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు,డా.వైయస్ఆర్ హెల్త్ క్లీనిక్స్, డిజిటల్ లైబ్రరీలు, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ సెంటర్ల భవననిర్మాణాలను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులనుఆదేశించారు.బుధవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో ఆయన జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో వివిధ ప్రభుత్వ భవన నిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రాధాన్యతా భవననిర్మాణాలు, జగనన్న లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు, గడప గడపకు మన ప్రభుత్వం పనులు,నాడు-నేడు కార్యక్రమం పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించిన ఆయన నిర్ణీతసమయానికి పూర్తి చేయాల్సిన లక్ష్యాలను ఇంజనీరింగ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యతా భవన నిర్మాణాల పూర్తి ప్రభుత్వ అత్యంతప్రాధాన్యత అంశమని, మండలాల వారీగా అధికారులకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. జగనన్న లేఅవుట్లలో అప్రోచ్, అంతర్గత రహదారుల నిర్మాణాలతో పాటు మెరకపనులు, విద్యుత్, నీటి వసతి కల్పించాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోగుర్తించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, మనబడి నాడు-నేడు కార్యక్రమం కింద చేపట్టినపనులను వేగవంతం చేయాలన్నారు. కేసరపల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన మట్టి పరీక్షలకోసం కాలువలకు సాగునీరు వదలడంతో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని అధికారులు కలెక్టర్‌దృష్టికి తీసుకురాగా, ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఉంది కాబట్టి రెండు మూడు రోజులపాటు సంబంధించిన కాలువకు నీటిని నిలుపుదల చేసి మట్టి నమూనాలను తీసుకోవాలని సూచించారు. ఆప్రాంతంలోని జగనన్న లేఅవుట్లలో ఇళు నిర్మించుకోవడానికి నిర్మించబోయే ఈ వంతెన ఎంతో కీలకమని బ్రిడ్జి నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఈ కె. విజయకుమారి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ఇంజనీర్ శ్రీనివాసరావు, సమగ్ర శిక్షా ఏపీసీ ఇన్చార్జి ఏ.శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య తోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు: డాక్టర్ బాబూరావు

**పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు పంపిణీ**



చీరాల,జూలై 05, ప్రజాపాలన : కృషి, పట్టుదలతో విద్యను అభ్యసిస్తే, ఉన్నతస్థాయికి చేరుకోవచ్చని, అంబేద్కర్ ఐడియాలజీ ఫోరం చైర్మ న్, రోటరీ మాజీ అధ్యక్షులు, ప్రేమ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఐ. బాబూరావు అన్నారు. మండల పరిధిలోని విజయలక్ష్మీ పురం, మండల పరి షత్ ప్రాథమిక పాఠశాలలో, విద్యార్థినీ, విద్యార్థులకు, డాక్టర్ శంకర రెడ్డి తో కలిసి,డాక్టర్ బాబురావు నోట్ పుస్తకాలను, పలకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబూరావు మాట్లాడుతూ, తన వంతు సామాజిక సేవాకార్యక్రమాలను, నిరంతరం చేస్తూ ఉంటానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, టీచర్ రంగారావు, స్కూల్ కమిటీ సభ్యులు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తో కలిసి ల్యాబ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నియోజకవర్గ అభివృద్ధికి యువకునిలా ఎమ్మెల్యే బలరామ్ చూపే శ్రద్ధ స్ఫూర్తిదాయకం**



వేటపాలెం, జూలై 05, ప్రజాపాలన : నియోజకవర్గ అభి వృద్ధికి యువకునిలా మీరు చూపే శ్రద్ధ స్ఫూర్తిదాయకమని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి ని, జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ప్రశంసించారు.చీరాల నియోజకవర్గ పరిధిలోని, వేటపాలెం మండలం, దేశా యిపేట పంచాయితీ పరిధిలో, నాబార్డు నిధుల కింద, రు.96 లక్షల రూపాయల తో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అగ్రికల్చరల్ టెస్టింగ్ ల్యాబ్ ను, బాపట్ల జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ పి.రంజిత్ భాషా, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి తో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభాకరరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి, ఏ.ఓ.సుమతి, అధికారులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర వేదిక ఆధ్వర్యంలో ఉండవల్లితో ముఖాముఖి



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : గాంధీనగర్ ఫిలిం ఛాంబర్ హాల్ ప్రముఖ పత్రికా సంపాదకులు కేబీజీ తిలక్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉండవల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతూరామోజీరావు చేసింది ముమ్మాటికీ తప్పే,కచ్చితంగా కోర్టులో మార్గదర్శికి వ్యతిరేక తీర్పు వస్తుంది.ఇప్పటికైనా రామోజీ తాను తప్పు చేసినట్లుగా ఒప్పుకోవడం మంచిది అన్నారు.యూసీసీ బీజేపీ సిద్ధాంతం కాదు,రాజ్యాంగ మౌలిక స్వరూపంలోనే ప్రతిపాదన ఉంది. ఆర్థిక అసమానతలను రూపుమాపేందుకు అప్పట్లో ఆ ప్రతిపాదన.పేదరికం ఎక్కడ ఎక్కువ ఉంటుందో అక్కడ జన సంఖ్య ఎక్కువగా ఉంటుంది.యూసీసీ అవసరం లేదని 21వ లా కమిషన్ మోదీ ప్రభుత్వానికి సూచించింది 22వ లా కమిషన్ కూడా జూన్ 24న తొందరపడి ముందుకెళ్లొద్దని సూచించింది.మేనరిక వివాహాలు చట్టప్రకారం చెల్లవు. కానీ సంప్రదాయంగా వస్తోంది కాబట్టి అభ్యంతరం లేకపోతోంది.భిన్న మతాలు, భిన్న సంస్కృతులు, విభిన్న సంప్రదాయాలున్న మన దేశంలో యూసీసీ అమల్లోకి తేవడం సులువు కాదు.ప్రయత్నం మంచిదే కానీ, మిగిలిన అంశాలన్నీ పక్కనబెట్టి ఇప్పుడెందుకీ హడావిడి ఆర్థిక అసమానతలను తొలగించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టాలి.యూసీసీపై వైసీపీ, టీడీపీ విధానం బయటపెట్టాలి. యూసీసీపై ఆ రెండు పార్టీలు శ్వేతపత్రం విడుదల చేయాలి. జనసేన కూడా యూసీసీపై స్పష్టతనివ్వాలి.పార్లమెంటులో బిల్లు పెడితే రాష్ట్రంలోని రెండు ప్రధాన పార్టీలు అనుకూలంగా ఓటు వేస్తాయి.సదరు పార్టీలు యూసీసీపై తమ విధానాన్ని ప్రజలకు వెల్లడించాలి.స్వప్రయోజనాల కోసం, అధికారమే పరమావధిగా వ్యవహరించడం సరికాదు. సైద్ధాంతిక కాలుష్యం చాలా వేగంగా విస్తరిస్తోంది. ఈ జాడ్యాన్ని నివారించాల్సిన బాధ్యత మీడియాపై ఉంది అని ఉండవల్లి అన్నారు.యూసీసీపై విస్తృత చర్చ జరగాలి.చట్ట సవరణల ద్వారా క్రమబద్ధీకరించుకోవాలి తప్ప, యూసీసీ లాంటివి అవసరం లేదు.ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూ కాశ్మీర్ కు పెద్దగా ఒరిగిందేమీ లేదు.నెంబర్ గేమ్ కోసమే బీజేపీ యూసీసీ బిల్లు ప్రతిపాదన చేస్తోంది.దయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి బాధ్యులెవరో తేల్చాలి.నిర్వాసితులకు ప్రకటించిన ప్యాకేజీ అమలుపై, ప్రాజెక్ట నిర్మాణంపై శ్వేతపత్రం విడుదల చేయాలి.కేంద్ర ప్రభుత్వం ఒక కోటి 64 లక్షల కోట్ల అప్పులు చేసింది. కేంద్రం గురించి నోరెత్తే సాహసం ఎందుకు చెయ్యట్లేదు. రాష్ట్ర విభజన అసంబద్ధంగా జరిగింది. ఏపీ రెవెన్యూ లోటు భర్తీకి విభజన సమయంలోనే హామీ ఇచ్చి, నెరవేర్చలేదు. అన్ని ఇబ్బందులకు కారణం కేంద్ర ప్రభుత్వమే.. రాష్ట్రాల వాటా రాష్ట్రాలకు సక్రమంగా ఇస్తే సమస్యలుండవు.మంచిరోజులు రావాలని కోరుకోవడం తప్ప చేయగలిగిందేమీ కనిపించడం లేదు.విద్వేషాన్ని వ్యాపింపజేయడమే ప్రస్తుతం రాజకీయంగా మారింది.ఇన్నేళ్ల నుంచి పటిష్టంగా ఉన్న గొప్ప వ్యవస్థని నాశనం చేసే కుట్ర జరుగుతోంది.విద్వేష ప్రచారాలను తయారుచేసి ప్రజల్లోకి వదులుతున్న వారిని కట్టడి చేయాల్సిన బాధ్యత మోదీపై ఉంది. గాంధీ, నెహ్రూలను కించపరిచేలా విద్వేష ప్రచారం చేస్తున్నారు.గాంధీకి జాతిపిత బిరుదునిచ్చింది నేతాజీనే. గాంధీ -నెహ్రూలతో నేతాజీకి సైద్ధాంతిక విబేధాలు తప్ప వేరే తగవులేమీ లేవు ఇలా అరుణ్ కుమార్ తో ముఖాముఖి కార్యక్రమం సుదీర్ఘంగా సాగింది.

## భీమవరం నుంచి మళ్లీ పోటీకి...సై అంటున్న పవన్..

(మొదటి పేజీ తరువాయి)

పవన్ మళ్లీ భీమవరం బరిలోనే నిలుస్తారంటూ బలమైన సంకేతాలు సైతం ఆ పార్టీ నుంచి వస్తున్నాయి. ముఖ్యంగా రెండో దఫా వారాహి విజయ యాత్ర షెడ్యూల్ రేపో, మాపో విడుదలవుతుంది. అది భీమవరం నుంచి మొదలైనా లేదా ఏలూరులో మొదలై ఉంగుటూరు , తాడేపల్లిగూడెం , తణుకు, ఆచంట మీదుగా భీమవరం చేరుకున్నాక రెండు రోజుల పాటు భీమవరంలోనే పవన్ కళ్యాణ్ బస చేయటం ఖాయంగా కనిపిస్తుంది. ఇదే సందర్భంలో కేవలం నేతలను మాత్రమే కాకుండా పవన్ కార్యకర్తలను సైతం కలుస్తారని ప్రచారం జరుగుతుంది.

**భీమవరం కేంద్రంగా పవన్ రాజకీయం..**

మనం ఇంతకు ముందే చెప్పుకున్నట్లు జనసేన వర్గాల నుంచి ఇదే సంకేతాలు బలంగా వస్తున్నాయి . ముఖ్యంగా గోదావరి జిల్లాలను అంటి పెట్టుకుని ఉంటా అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించటం , భీమవరం సభలో ప్రసంగిస్తూ ఇది నేను పోటీ చేసే ప్రాంతం కాబట్టే డంపింగ్ యార్డ్ చూసాను.. మీరు చూసారా అంటూ అధికార వైసిపికి చెందిన తన ప్రత్యర్థి గ్రంధి శ్రీనివాస్ ను నిలదీయటం కూడా ఒక కారణం కనిపిస్తుంది. ముఖ్యంగా ఇక్కడ బలమైన సామాజిక వర్గాలుగా కాపులు , రాజుల తో పాటు శెట్టిబలిజ , గౌడ , తూర్పు కాపు వంటి వెనుకబడిన కులాల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దింతో సామజిక వర్గాల నేతలు తూర్పు కాపులతో పాటు గౌడ , శెట్టిబలిజ కుల నాయకులతో పవన్ వ్యూహాత్మకంగా సమావేశాలు నిర్వహించారు. వారి సమస్యలను ప్రస్తావించటం కూడా ఆయా వర్గాలను జనసేనకు చేరువ చేయటంలో భాగమనేది జరుగుతున్న ప్రచారం.

అయితే ఇవే సామాజికవర్గాల నేతలు పవన్ కళ్యాణ్ పర్యటన తరువాత అధికార వైసీపీకి అనుకూలంగా సమావేశాలు నిర్వహించటం, ప్రకటనలు చేయటం భీమవరం రాజకీయాలను వేడెక్కిస్తుంది . ఈ నేపథ్యంలో పవన్ ప్రసంగాలు వచ్చే ఎన్నికల్లో ఎంత వరకు ఓట్లు రాలుస్తాయనేది వేచి చూడాల్సిన ఉంటుంది. మరోవైపు పవన్ కళ్యాణ్ 2019 ఎన్నికల్లో దాదాపు 8 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇది జనసేన కార్యకర్తలు జీర్ణించుకోలేని విషయం. అయితే ఆ తరువాత పవన్ కళ్యాణ్ భీమవరంలో జనవాణి కార్యక్రమాన్ని మొదలు పెట్టటం , వారాహి సందర్భంగా బస ఇవన్నీ ఒకవైపు చేస్తుంటే పవన్ పట్ల సానుకూలత , ఓడిపోయారనే సానుభూతి పెరిగిందనేది జనసేన వైపు నుంచి వినిపిస్తున్న మాట . ఇక్కడ గత ఎన్నికల్లో ఒడి పోయిన సింపతి వర్క్ అవుట్ అవుతుందా , టి డి పి - జనసేన పొత్తు అనుకూలంగా మారుతుందా అంటే మరికొంత కాలం ఆగాల్సిందే ..! . ఇక్కడా పవన్ ఓటమి తరువాత ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు గోవిందరావు పార్టీని బలోపేతం చేయటానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నారు . భీమవరం నియోజవర్గంలో టౌన్, గ్రామంలలో నాయకులను నియమించి బలమైన కార్యకర్తలను ఏర్పాటు చేసుకున్నారు. 2024 లో జనసేన విజయం సాధించేందుకు అన్ని ప్లాన్లు వేస్తున్నారు. ఇప్పటికే వీరవాసరం మండలంలో టిడిపి తో కలిసి ఎన్నికల్లో పోటీ చేసి మెరుగైన ఫలితం సాధించారు . గత పంచాయతీ, ఎంపీటీసీ , జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి తో జనసేన కలసి పోటీ చేసింది. వీరవాసరం మండలం జడ్పిటిసి జనసేన గెలుచుకుంటే మండల పరిషత్ చైర్మన్ పదవి టిడిపి గెలుచుకున్నాయి.

**టిడిపి, జనసేన పొత్తు ఉంటే..**

వై సి పి వ్యతిరేక ఓటు చీలనీయను అన్న పవన్ కళ్యాణ్ మాటతో టిడిపి , జనసేన మధ్య పొత్తు ఖాయం అనేది స్పష్టమవుతుందనేది సాధారణ రాజకీయ అవగాహన ఉన్న ప్రతి ఒక్కరు నిర్ధారణకు వచ్చిన పరిస్థితి . ఈక్రమంలో పశ్చిమగోదావరి జిల్లాలో నర్సాపురం , పాలకొల్లు , ఉండి , ఆచంట , భీమవరం , తణుకు , తాడేపల్లిగూడెం నియోజకవర్గాలు ఉన్నాయి . ఇక్కడ 2019 ఎన్నికల్లో టీడీపీ రెండు స్థానాల్లో విజయం సాధించింది . దీన్తో ఆరెండు చోట్ల తో పాటు మరో మూడు చోట్ల టి డి పి సర్వే చేయించుకుని మొత్తం 5 సీట్లు కావాలని రెండు జనసేనకు ఇవ్వాలనే యోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది . అయితే జనసేన మాత్రం గత ఎన్నికల్లో భీమవరం , నరసాపురం ల్లో రెండో స్థానంలో నిలిచిన నియోజకవర్గాలతో పాటు మరో మూడు స్థానాల కోసం పట్టు పడుతున్నట్లు ప్రచారం జరుగుతుంద .

**పార్టీల బలం బలహీనతలు..**

2019 ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు వచ్చిన ఓట్లు. పరిశీలిస్తే భీమవరంలో మొత్తం ఓట్లు : 246342, ఇందులో వైసీపీ. : 70642 సాధించగా జ నసేన. : 62285 రెండో స్థానంలో నిలిచింది , టిడిపి. : 54, 037 ఓట్లతో మూడో స్థానానికి పరిమిత మైన పరిస్థితి . ఈ ఎన్నికల్లో గెలిచిన గ్రంధి శ్రీనివాస్ పవన్ కళ్యాణ్ పై మెజారిటీ 8, 357 ఓట్లు సాధించారు . ప్రస్తుతం అధికార పార్టీ పై సహజంగా ఉండే వ్యతిరేకత , టి డి పి -జనసేన పొత్తు ప్రభావంతో పవన్ గెలుస్తారని జనసేన నేతలు ధీమాగా ఉన్నారు . జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ భీమవరంలో పోటీ చేస్తారనే ప్రచారంతో నియోజవర్గం ప్రజలందరిలోనూ ప్రత్యేక ఆసక్తి ఉంది. ఎన్నికల్లో ఓడిపోయిన పవన్ కళ్యాణ్ ను గెలిపించేందుకు జనసేన నాయకులు బలంగా కృషి చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఓటమి పాలైన సానుభూతి నియోజకవర్గ ప్రజల్లో కనిపిస్తుంది . నియోజవర్గంలో కీలక మండలమైన వీరవాసరం ఇప్పటికే జనసేన ప్రాబల్యాన్ని చూపిస్తుంది. జనసేన నాయకులు, కార్యకర్తలు గ్రౌండ్ వర్క్ సైలెంట్ గా చేస్తున్నారు. నియోజవర్గ సమస్యలపై పోరాడుతున్నారు. తాడేరు వంతెన నిర్మాణం కోసం పాదయాత్ర, రైతు సమస్యలపై పోరాటం జనసేనను ప్రజల్లోనికి తీసుకెళ్లాయి.

## పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేస్తున్నాం: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూన్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :భీమవరం పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నామని దీనిలో భాగంగా ప్రతి వార్డులోని శివారు ప్రాంతాలకు కూడా సిసి రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని 15వ వార్డులో ప్రజల కోరిక మేరకు సిసి రోడ్లు నిర్మించేందుకు ఆ ప్రాంతాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పరిశీలించారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని మున్సిపల్ డిఈ విజయ్ ను ఆదేశించారు. అనంతరం వీరమ్మ పార్కు వద్ద రోడ్డును పరిశీలించి ఆ ప్రాంతంలో డ్రైనేజీ నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలను సిద్ధం చేయాలని డిఈ ని ఆదేశించారు. ప్రజలు తమ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి తనకు పలు సూచనలు చేస్తున్న నేపథ్యంలో వారి సూచన మేరకు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. భీమవరం పట్టణాన్ని అభివృద్ధి పథంలో రాష్ట్రస్థాయిలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని దీనిలో ఎటువంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు చిన్నమిల్లి వెంకటరాయుడు, ముద్దల కరుణకుమార్, కొట్టి కుటుంబరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఆక్రమణ చెరలో మున్సిపల్ భవనం



పొన్నూరు జూలై05( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంక్ పక్కన ఉన్న మున్సిపల్ భవనం కొన్ని సంవత్సరాల నుండి ఆక్రమణకు గురైంది. గతంలో ఓవర్ హెడ్ ట్యాంక్ కాపలాదారుడిగా మున్సిపల్ అధికారులు సిబ్బందిని నియమించారు. గత ప్రభుత్వ హయాంలో కాపలాదారుడుని వెళ్ళగొట్టి ప్రస్తుతం మున్సిపల్ ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్న ఓ వ్యక్తి ఆ భవనాన్ని ఆక్రమించుకున్నాడు. ఆక్రమించుకోవటమే కాక చుట్టుప్రక్కల వారిని ఇబ్బంది పెడుతూ నా నా యాగి చేస్తున్నాడని కాలనీ ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇదేమని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి జైలు పాలు చేస్తానని బెదిరించడం అతనికి పరిపాటిగా మారిందని కాలనీవాసులు చెప్పకనే చెబుతున్నారు. గతంలో మున్సిపల్ అధికారులకు ఆ వ్యక్తిపై ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని వారు తెలిపారు. ప్రభుత్వ భవనాన్ని ఆక్రమణ చేయడమే కాకుండా అక్కడ కాపలాదారులు కూడా వెళ్లగొట్టి తనదైన స్టైల్ లో సంవత్సరాల తరబడి భవనంలో నివాసముంటున్నా వ్యక్తిపై చర్యలు తీసుకొని అధికారులు శాశ్వతంగా ఓవర్ హెడ్ ట్యాంక్ కాపలాదారుడిని నియమించాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ విషయమై శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ను వివరణ కోరగా ఓవర్ హెడ్ ట్యాంక్ కాపలాదారుడు లేకపోవడం నిజమేనని అక్రమంగా భవనంలో నివాసం ఉంటున్న వారిపై విచారించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

## మండల పరిషత్ కార్యాలయానికి పొంచి ఉన్న ప్రమాదం



పొన్నూరు జూలై (ప్రజా పలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం భవనం గోడలపై చుట్టూ రాగి చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి భవనం గోడలు పగుళ్లు లిస్తున్నాయి. దీంతో శాశ్వత కట్టడాలుకు ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకపక్క మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో పిచ్చి మొక్కలు, ముళ్ళపొదలు పెరిగి చిట్టడవిని తలపిస్తుంది. ఈ ప్రాంగణంలో విష సర్పాలు సంచరిస్తున్నాయని కార్యాలయ సిబ్బంది చెబుతున్నారు. శాఖల సమన్వయం లేకపోవడంతో భవనం బాగోగులు ఎవరు పట్టించుకోవటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని లేనిచో శాశ్వత భవనాలు కూలిపోయే ప్రమాదం పొంచి ఉండటం గమనార్హం.

# జగనన్న సురక్ష ద్వారా ఇంటిముంగిటకే ప్రభుత్వ సేవలు..

**జగనన్న పాలనలో ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగనక్కర్లేదు..**

**పారదర్శకమైన పాలన అందిస్తున్న జగనన్నకు అండగా నిలుద్దాం..**

**నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 5 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రజలకు ఏది అవసరమో ముందుగా ప్రభుత్వమే గుర్తించి వారి ఇంటి ముంగటికే వెళ్లి అన్ని సమస్యలను పరిష్కరిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజలకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకుంటున్న జగనన్నకు ప్రజలంతా అండగా నిలవాలని డా. గోపిరెడ్డి గారు కోరారు. అవసరమైన వారికి సర్టిఫికేట్లు అందజేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. నరసరావుపేట పట్టణంలోని 03 మరియు 11వ వార్డ్ సచివాలయంలోని బుధవారం "జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు ప్రభుత్వం అధికారుల, పార్టీ నేతలుతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమకు సర్టిఫికెట్లు కావాలని దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటికప్పుడే ధృవీకరణ పత్రాలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్షలో గృహసారథులు, వాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, మండల రెవెన్యూ అధికారులు అందరినీ భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన ప్రతి చోటా వాలంటీర్ల పరిధిలో ఉన్నటువంటి ప్రతి ఇంటిని సందర్శించి వారికి అవసరమైన సర్టిఫికేట్లకు సంబంధించిన దరఖాస్తులు తీసుకొని ఆ రోజే అందించడం జరుగుతుందన్నారు. ఏదైనా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకం సర్టిఫికేట్ లేకపోవడం వల్ల దాన్ని పొందలేకపోతున్నామని అనుకున్న వాళ్ళకి వెంటనే దరఖాస్తు నమోదు చేసే ఆ సర్టిఫికెట్ అందిస్తున్నామని తెలిపారు.. ఈ ప్రక్రియ ప్రతి సచివాలయంలో రోజుకు రెండేసి సచివాలయాల్లో 30 రోజులు పాటు జరుగుతుందని తెలిపారు. ప్రతి మండలంలోని ఎమ్మార్వో, ఎంపీడీవో.... వీరిద్దరి ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు తెలిపారు. అందులో కుల, వివాహ, జనన, మరణ, కుటుంబ తదితర సర్టిఫికేట్లు అందిస్తున్నామన్నారు. శాసన సభ్యులంతా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల్లోకి వెళుతున్న క్రమంలో అర్హత ఉండి కూడా కొంతమందికి పెన్షన్ రాలేదనో, వైయస్సార్ ఆసరా రాలేదని, రైతు భరోసా రాలేదనో ఇలా... రకరకాలుగా తమకు తెలియజేశారని వాటి పరిష్కారం కోసమే ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు లిశ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. 1902 నంబర్‌కు ఫోన్ చేసి మనకు ఎందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదన్న సమస్యను అక్కడ తెలియజేస్తే నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం వారి ఆ సమస్యను పరిష్కరించేలా వెసులుబాటు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం ఉన్నప్పటికీ కూడా ఇంటింటికి వెళ్లి ఎవరెవరికి ఏ సర్టిఫికేట్ కావాలో తెలుసుకొని మరి 11 రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేసేందుకు లిజగనన్న సురక్షలి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏ సర్టిఫికెట్ వల్ల సంక్షేమ పథకం రాలేదో గృహసారథులు, వాలంటీర్లు తెలుసుకొని మీ ఇంటి వద్దే సమస్యకు సంబంధించిన టోకెన్లు







జనరేట్ చేసి అదే రోజు మీకు సర్టిఫికెట్లు ఇస్తూ ఉండడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు..ప్రజలను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పే పరిస్థితిని మార్చి ప్రభుత్వమే నేరుగా ప్రజల ఇంటి ముంగిటకు వచ్చి సేవలందించేటువంటి ఆదర్శ పారదర్శకమైనటువంటి పాలన జగన్మోహన్ రెడ్డి గారు తీసుకొచ్చారని అన్నారు. ప్రజల కోసం ఎంతో నిజాయితీగా, పారదర్శకమైన పాలన అందిస్తున్నటువంటి జగన్మోహన్ రెడ్డి గారికి మనమంతా అండగా నిలవాలని గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . "జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డ్ ఇన్చార్జిలు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, పెద్ద ఎత్తున వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దు: ఎమ్మెల్యే గ్రంధి



వీరవాసరం, జూన్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఉపాధ్యాయులకు క్లాస్ తీసుకున్నారు. స్థానిక ఎం.ఆర్.కె జడ్పీ హైస్కూల్లో బుధవారం అమ్మఒడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిల్లల భవిష్యత్తు బాగుండాలనే లక్ష్యంతో గత నాలుగేళ్ల కాలంలో సుమారు 60 వేల కోట్లకు పైగా నిధులను ఖర్చు చేశారని ఇటువంటి నేపథ్యంలో ఉపాధ్యాయులు తమ విధులను బాధ్యతగా నిర్వర్తించి విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కల్పించే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ హైస్కూల్లో గత ఏడాది, ఈ ఏడాది పదవతరగతి ఫలితాలు చాలా దారుణంగా ఉన్నాయని ఇది చాలా బాధాకరమని అన్నారు. తెలుగులో సైతం విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారంటే సిగ్గుచేటని ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ పనితీరును సమీక్షించుకోవాలని కోరారు. పిల్లల చదువులు తల్లులకు భారం కాకూడదనే లక్ష్యంతో అమ్మఒడి ,జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విదేశీ విద్యాదీవెన వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. పిల్లల భవిష్యత్తు బంగారుబాటగా ఉండడానికి వారు ఇంటర్వ్యూలలో ఉత్తీర్ణత సాధించడానికి అత్యంత అవసరమైన ఇంగ్లీష్ భాషను కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఒక్క వీరవాసరం మండలంలోనే నాడు– నేడు పథకంలో పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు మించి అభివృద్ధి చేయడంతో పాటు విద్యాపరంగా సుమారుగా 60 కోట్ల రూపాయల నిధులను ఖర్చుచేయడం జరిగిందని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుల పట్ల ఎంతో బాధ్యత తీసుకోవాలని, ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించి విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించాలని ఆయన సూచించారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్ : ఏర్పేడు మండలం మిర్లపాక పంచాయతీలు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పేడు వైసిపి ఇన్చార్జి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం మేర్లపాక సర్పంచ్ కే గంగాధర్ గారు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీవో గిడ్డయ్య డిఆర్డిఏ అధికారిని జడ్పిటిసి తిరుమలయ్య ఏర్పేడు ఎంపీటీసీ భారత్ కుమార్, శంకరయ్య కోఆప్షన్ నెంబర్ బత్తి శెట్టి సింగల్ విండో చైర్మన్ జనార్దన్ యాదవ్ ఎంపీపీ గీత వైస్ ఎంపీపీ జమ్మల శ్రీనివాసులు యాదవ్ సర్పంచ్ చిందేపల్లి పెంచలయ్య పరమాలపల్లె చంద్రశేఖర్ మరియు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది వార్డు మెంబర్లు వెంకటేశ్వర్లు, మె రుం ప్రతిభ, మరియు గ్రామ ప్రజలు గంగారం, మోహన్, మధు ,గున్నయ్య, ఏలూరు మస్తానమ్మ, నాగరాజు మొదలగు వారు పాల్గొన్నరు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగా



నరసాపురం జూలై 5 (ప్రజాపాలన ప్రతినిధి) : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషిచేసి ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తూ తన ప్రాణాన్ని సైతం అర్పించిన మహనీయుడు వంగవీటి మోహనరంగా అని జనసేన పార్టీ రాష్ట్ర పిఎసి సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ అన్నారు. వంగవీటి మోహనరంగా 76 వ జయంతి సందర్భంగా మంగళవారం రాత్రి నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ బూత్ కమిటీ చైర్మన్ జక్కం బాబ్జి నివాసంలో వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగవీటి మోహన రంగా తనయుడు వంగవీటి రాధా ముఖ్య అతిథిగా పాల్గొని వంగవీటి రంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి బొమ్మిడి నాయకర్, జక్కం బాబ్జి, అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా తన తండ్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన అభిమానులకు వంగవీటి రాధా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, వంగవీటి రంగా అభిమానులు పాల్గొన్నారు.




AMBEDKAR RAJANEETHI MOVEMENT INDIA

జై భీమ్

పూలే, అంబేడ్కర్ చెప్పినట్లుగా అత్యధిక జనాభా ఉన్న మనం రాష్ట్రాన్ని పరిపాలించాలి.

గడచిన 74 సంవత్సరాలు పాలకులు మనల్ని రిప్రజెంటేషన్‌ల ద్వారా అడుక్కునేటట్లు చేశారు.

ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి, మన రాష్ట్రాన్ని మనమే పాలించే విధంగా తయారవ్వాలి.

మన ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం మాత్రమే కావాలి

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

గురువారం 06, జులై 2023

## హెల్త్ మిషన్ ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వ వివక్ష

సిఎఫ్‌డబ్ల్యు పరిధిలో ఉన్న రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సెలవులను ఎన్‌హెచ్‌ఎంలో కూడా అమలు చెయ్యాలి. కాని రాష్ట్రంలో అమలు చెయ్యడంలేదు. ప్రతి సంవత్సరం వేతనాలలో కనీసం 5 శాతం ఇంక్రిమెంట్ ఇస్తూ ప్రతీ 3 లేదా 5 సంవత్సరాలకు బేసిక్ వేతనాలను పెంచాలి. బోనస్‌లు, ఇన్‌సెంటివ్‌లు అమలు చెయ్యాలి. మెడికల్ ఇన్సూరెన్స్, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్‌లు వర్తింపచెయ్యాలి. కార్మిక చట్టాలు అమలు చెయ్యాలి. ఫిర్యాదుల పరిష్కారానికి కమిటీని ఏర్పాటు చెయ్యాలి. కాని ఇవేవీ అమలు చెయ్యకుండా రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ విభాగంలో 189 క్యాడర్లలో 22 వేల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సేవలందిస్తున్నారు. దాదాపు 16 సంవత్సరాలుగా వీరిలో ఎక్కువ మంది రాష్ట్ర ప్రజానీకానికి సేవలందిస్తున్నారు. కాని రాష్ట్ర ప్రభుత్వం, వైద్య శాఖ అధికారులు వీరిపై వివక్ష చూపుతున్నారు. ఈ వివక్షకు వ్యతిరేకంగా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు ఆందోళనల బాట పట్టారు. తమకు కూడా రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులకు అమలుచేస్తున్న విధంగా మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చెయ్యాలని కేంద్ర మార్గదర్శకాల ప్రకారం హ్యూమన్ రిసోర్స్ సెల్‌ను ఏర్పాటు చేసి హెచ్.ఆర్ పాలసీని అమలు చెయ్యాలని, ఒకే క్యాడర్ ఒకే వేతనం అమలు చెయ్యాలని, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్‌లలో వలే రెగ్యులరైజ్ చెయ్యాలని కోరుతూ ఆందోళనలు చేస్తున్నారు. 2005 ఏప్రిల్ 12న కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలకు ఆరోగ్య సేవలను విస్తరించే క్రమంలో మాతా శిశు సంరక్షణ కోసం, నియోనేటల్, మెటర్నటీ మోర్టాలిటీ రేటు తగ్గించటానికి, మురికి వాడల్లో నివసించే ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యసేవలను అందించటానికి నేషనల్ రూరల్ హెల్త్ మిషన్‌ను, 2013 మే 1న పట్టణ ప్రాంతంలోని పేదలకు సేవలందించటానికి నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్‌ను ప్రారంభించారు. అనంతరం దీనిని నేషనల్ హెల్త్ మిషన్‌గా మార్చారు. ఈ నేపథ్యంలో భారతదేశం లోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం నుంచి వచ్చే నిధులను వినియోగించుకుంటూ లక్షలాది మంది ఉద్యోగులను వైద్య, ఆరోగ్య శాఖలో నియమించుకొని ప్రజలకు సేవలందిస్తున్నాయి. కాని మన రాష్ట్రంలో కేంద్ర నిధులను వివిధ వైద్య, ఆరోగ్య పథకాలకు వాడుకుంటూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు కేంద్ర మార్గదర్శకాల ప్రకారం అమలు చెయ్యాల్సిన హెచ్.ఆర్ పాలసీకి తిలోదకాలు ఇచ్చింది. సిఎఫ్‌డబ్ల్యు పరిధిలో ఉన్న రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సెలవులను ఎన్‌హెచ్‌ఎంలో కూడా అమలు చెయ్యాలి. కాని రాష్ట్రంలో అమలు చెయ్యడంలేదు. ప్రతి సంవత్సరం వేతనాలలో కనీసం 5 శాతం ఇంక్రిమెంట్ ఇస్తూ ప్రతీ 3 లేదా 5 సంవత్సరాలకు బేసిక్ వేతనాలను పెంచాలి. బోనస్‌లు, ఇన్‌సెంటివ్‌లు అమలు చెయ్యాలి. మెడికల్ ఇన్సూరెన్స్, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్‌లు వర్తింపచెయ్యాలి. కార్మిక చట్టాలు అమలు చెయ్యాలి. ఫిర్యాదుల పరిష్కారానికి కమిటీని ఏర్పాటు చెయ్యాలి. కాని ఇవేవీ అమలు చెయ్యకుండా రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతున్నది. అమానుషంగా వ్యవహరిస్తున్నది. దేశ వ్యాప్తంగా నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్‌లో దాదాపు 5 లక్షల మంది ఉద్యోగులు, మన రాష్ట్రంలో 22 వేల మంది పనిచేస్తున్నారు. వీరు లేకుండా రాష్ట్రంలో వైద్య ఆరోగ్య సేవలు పూర్తి స్థాయిలో అందే పరిస్థితి లేదు. కోవిడ్ కాలంలో కూడా వీరు సేవలందించారు. వేలాది మంది కోవిడ్ బారిన పడ్డారు. పదుల సంఖ్యలో చనిపోయారు. ఆంత్రాక్స్ వైరస్ నుండి కరోనా వైరస్ వరకు భయపడకుండా సేవలందించారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులకి మాత్రమే కోవిడ్ కాలంలో చనిపోయిన వారికి రూ. 10 నుండి రూ. 25 లక్షల వరకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించింది. కాని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం రూ. 2 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకుంది. దుర్మార్గపు యజమానిగా వ్యవహరించింది. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వీరు సేవలందిస్తున్నా వీరికి నామ మాత్రంగా వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్నది. పి.ఎఫ్ మినహా ఎటువంటి సౌకర్యాలను వర్తింపచెయ్యటంలేదు. కనీసం వైద్య, ఆరోగ్య శాఖలో ఇతర కాంట్రాక్ట్ ఉద్యోగులకు వర్తింపచేస్తున్న మినిమమ్ టైమ్ స్కేల్‌ను కూడా అమలు చెయ్యకుండా రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతున్నది. గత 4 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం పెంచాల్సిన 5 శాతం వేతనాలను పెంచకపోవడం వలన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు 150 కోట్ల రూపాయలు నష్టపోయారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చెయ్యకుండా తాత్సారం చేస్తున్నది. నేషనల్ హెల్త్ మిషన్ లోని వివిధ విభాగాలైన అర్బన్ హెల్త్, ఆర్‌ఎన్‌టిసిపి, ఆర్‌బిఎస్‌కె, ఆర్‌బిఎస్‌యు, ఎన్ఆర్‌సి, ఎస్‌ఎన్‌సియు, ఎన్‌టిఎల్‌పి, ఎన్‌ఎంహెచ్‌పి, ఆర్‌కెఎస్‌కె, ఎంహెచ్‌పి, ట్రామా, బ్లడ్ బ్యాంకులు, ఆయూష్, అడాలసెంట్ హెల్త్ తదితర విభాగాలలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిన స్పెషలిస్టు డాక్టర్లు, డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఎఎన్‌ఎంలు, ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫిజియో థెరపిస్టులు, సైకాలజిస్టులు, న్యూట్రీషియనిస్టులు, ఓటి, ఎక్స్‌రే టెక్నీషియన్లు, డెంటల్ హైజీనిస్టులు, ఎంఎన్‌ఓ, ఎఫ్‌ఎన్‌ఓ, డిఇఓ, కంటింజెంట్, సపోర్టింగ్ స్టాఫ్, ఆఫీసు సిబ్బంది, క్లాస్ 4 సిబ్బందికీ, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం, స్టాటిస్టికల్ ఆఫీసర్లు, జిల్లా క్యాడర్లు, అనేక ఇతర క్యాడర్లు పనిచేస్తున్నారు. వీరిలో ఒకే క్యాడర్, ఒకే క్వాలిఫికేషన్లు ఉన్నప్పటికీ ఒక్కొక్క విభాగంలో ఒక్కో రకంగా వేతనాలు చెల్లిస్తున్న పరిస్థితి ఉంది. ఒకే క్యాడర్‌కు ఎన్‌హెచ్‌ఎం లోని ఒక్కో విభాగంలో ఒక్కోరకమైన వేతనాలు చెల్లిస్తున్నారు. ఆయూష్ డాక్టర్లు, ఫిజియో థెరపిస్టులు, న్యూట్రీషియనిస్టులు, సైకాలిజిస్టులు, స్టాఫ్‌నర్సులకు... తదితర క్యాడర్లకు వేరు వేరు వేతనాలు చెల్లిస్తున్నారు. ఆర్‌కెఎస్‌కె కన్సల్టెంట్లకు, ఆర్‌బిఎస్‌కె లోని డిఇఐసి మేనేజర్లకు, ఆయూష్ లోని కాంపౌండర్లకు అర్బన్ హెల్త్ లోని అన్ని క్యాడర్లకు ఉత్తర్వుల కన్నా తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారు. అనేక సంవత్సరాలుగా ఉన్న ఈ లోపాలను సరిచెయ్యకపోగా అదే విధానాన్ని కొనసాగిస్తున్న దుస్థితి నేడు రాష్ట్రంలో ఉన్నది. ఈ నేపథ్యంలో తమపై వివక్షను ఆపాలని, వైద్య, ఆరోగ్యశాఖ లోని ఇతర కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వలే మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చెయ్యాలని, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం హెచ్‌ఆర్ పాలసీని అమలు చెయ్యాలని, ఒకే విభాగంలో ఒకే క్యాడర్ మధ్య వేతన వ్యత్యాసాలను సరిచెయ్యాలని, వేర్వేరు విభాగాల లోని ఒకే క్యాడర్ మధ్య వ్యత్యాసాలను తొలగించాలని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా లీవ్‌లు, సౌకర్యాలు కల్పించాలని నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు కోరుతూ ఆందోళనలు చేస్తున్నారు. వైద్య ఆరోగ్య రంగాన్ని అభివృద్ధి చేస్తానని, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ సేవలు అందించటంలో కీలక పాత్ర పోషించే ఈ ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి.

# పోలీసు దురాగతం : ఫ్రెంచి నిరసనలు !




పశ్చిమ దేశాలలో అమెరికా తరువాత ఫ్రాన్స్‌లోనే పోలీసుల చేతుల్లో ఎక్కువ మంది మరణిస్తున్నారు. ఉక్రెయిన్ సంక్షోభం, ఆర్థిక దిగజారుడు పరిణామాలు, వలసదారుల అంశాల మీద ఐరోపా దేశాల్లో పరిస్థితి దిగజారుతోంది. ఇటువంటి స్థితిలో జనంలో ఉన్న అసంతృప్తి... ఇలాంటి ఉదంతాలు జరిగినపుడు ఊహించని రీతిలో వెల్లడౌతుంది. ఫ్రాన్స్ ఆందోళనకు పూర్వరంగమిదే. నహేల్ హత్య ఊహించని ఉదంతమైనా దానికి ప్రతికూల స్పందన గూడు కట్టుకున్న అసంతృప్తికి నిదర్శనం. అల్జీరియా-మొరాకో సంతతికి చెందిన 17 సంవత్సరాల నహేల్ అనే కుర్రవాడు ట్రాఫిక్ సిగల్ నిబంధనలను ఉల్లంఘించాడంటూ పోలీసులు గుండెల మీద కాల్చి చంపిన దురంతం ప్రస్తుతం ఫ్రాన్స్‌ను ఊపివేస్తున్నది. జూన్ 27న పారిస్ శివార్లలోని నాన్‌తెరేలో ఈ దారుణం జరిగింది. ఇరవై తొమ్మిదవ తేదీన అంత్యక్రియల సందర్భంగా దేశమంతటా ఆగ్రహించినవారి తీవ్ర నిరసనలు, దాడులు కొనసాగుతున్నాయి. మధ్యేవాద, వామపక్ష పార్టీలు, శక్తులు ఈ ఉదంతాన్ని ఖండించాయి, నిరసనలో పాల్గొన్నాయి. ఒక మేయరు ఇంటి మీద తగులబడుతున్న కారును తోలి దాడికి పాల్పడ్డారంటే జాతి వివక్ష ఎలాంటి పరిస్థితికి దారి తీస్తుందో వెల్లడించింది. మైనారిటీల పట్ల దేశంలో ఉన్న జాతివివక్ష గురించి మరోసారి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఆందోళన రెండో వారంలోకి ప్రవేశించింది. ఉదయం ఎనిమిది గంటలపుడు మెర్సిడెజ్ కారు నడుపుతున్న నహేల్ ఒక స్టాప్ వద్ద ఉన్న ఇద్దరు పోలీసుల మీద దురుసుగా కారును పోనిచ్చేందుకు చూశాడనే కథనాలు వెలువడ్డాయి. అది వాస్తవం కాదని, వారిద్దరూ కారు పక్కనే ఉన్నట్లు, కారు కదలక ముందే ఒక పోలీసు కారులో ఉన్న నహేల్ మీద తుపాకి గురిపెట్టినట్లు కొన్ని వీడియోలు సామాజిక మాధ్యమంలో దర్శనమిచ్చాయి. కాల్పులు జరిపిన తరువాత అదుపుతప్పిన కారు సమీపంలోని ఒక స్థంభాన్ని ఢకొట్టి ఆగింది. 'నీ తలలో బుల్లెట్ దిగుతోంది' అన్న మాటలు వినిపించినట్లు ఒక టీవీ ఛానల్ పేర్కొన్నది. కాల్పులు జరిపినపుడు నహేల్‌తో పాటు కారులో మరో ఇద్దరు ఉన్నారని వారిలో ఒకడు పోలీసులతో మాట్లాడినట్లు, మరొకడు కారు దిగి పారిపోయినట్లు చూసిన వారు చెబుతున్నారు. కాల్పులు జరపటానికి ముందు బస్సులు వెళ్లే మార్గంలో పోతున్న కారును ఇద్దరు పోలీసులు మోటారు సైకిళ్ల మీద వెంబడించి ఆపేందుకు చూడగా నహేల్ కారును ఆపలేదు, కొంత దూరం వెళ్లిన తరువాత ట్రాఫిక్ కారణంగా నిలపాల్సి వచ్చింది. వెనుకనే వచ్చిన పోలీసుల్లో ఒకడు కారు పక్కకు వచ్చి కాల్పులు జరిపాడు. ఈ తీరుతో జనంలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. చైనా పర్యాటకులు వెళుతున్న బస్‌పై జరిగిన దాడి తరువాత అనేక దేశాలు తమ పౌరులను హెచ్చరిస్తూ ఫ్రాన్స్ వెళ్లవద్దని సలహా ఇచ్చాయి. గత వారం రోజులుగా దేశమంతటా వేలాది మంది సాయుధ పోలీసులను మోహరించి హింసాకాండను ఆపేందుకు పూనుకున్నారు. వేలాది మందిని అరెస్టు చేశారు. హింసాకాండకు పాల్పడుతున్న వారు తన మనవడి మరణాన్ని సాకుగా చూపుతున్నారని అమ్మమ్మ నాదియా ఒక టీవీలో చెప్పింది. ఆందోళనలు విరమించాలని కోరింది. నహేల్ ఉదంతం ఇలాంటి పరిస్థితిని ఎందుకు సృష్టించిందన్నది ప్రశ్న. 2020లో అమెరికాలోని మినియాపోలిస్ పట్టణంలో పోలీసులు జార్జి ఫ్లాయిడ్ అనే నల్లజాతి యువకుడిని ఊపిరాడకుండా చేసి చంపిన తీరును చుట్టుపక్కల ఉన్నవారు తీసిన వీడియో సంచలనంగా మారి ఆందోళనకు దారితీసింది. నహేల్‌ను కాల్చి చంపుతున్న వీడియో కూడా అలాంటి ప్రతిస్పందననే కలిగించింది. 2005లో పోలీసులు వెంటాడినపుడు ప్రమాదానికి గురై ఇద్దరు మరణించినపుడు దేశమంతటా మూడు వారాల పాటు తీవ్ర ఆందోళనలు జరిగాయి. ఆ తరువాత ఇప్పుడు అదే మాదిరి ఫ్రాన్సులోని మైనారిటీలు ఆందోళనకు పూనుకున్నారు. ఫ్రెంచి పోలీసుల దుర్మార్గపూరిత వైఖరి, జాతి వివక్ష తీరుతెన్నులకు ఈ ఉదంతాలు నిదర్శనం. నెలల తరబడి సాగిన పెన్షన్ సమ్మెలు, ఇతర ఆందోళనలతో అట్టుడికిన ఫ్రాన్స్‌లో అధికారాన్ని నెట్టుకువస్తున్న మాక్రాన్ ప్రభుత్వానికి తాజా ఆందోళనతో ఎదురైన సవాలు అత్యంత తీవ్రమైనది. అందుకే బ్రసెల్స్‌లో జరుగుతున్న ఒక సమావేశం నుంచి మాక్రాన్ ముందుగానే స్వదేశానికి చేరుకున్నారు. అంతేగాక, జర్మనీ పర్యటన వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. పెన్షన్ సంస్కరణలకు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్న సమయంలో బ్రిటన్ రాజు చార్లెస్ కూడా ఈ ఏడాది ప్రారంభంలో ఫ్రెంచి టూర్‌ను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. మన దేశంలోని మణిపూర్‌లో పరిస్థితి ఎంతగా దిగజారిందో తెలిసిందే. శాంతిగా ఉండాలని కనీసం ప్రధాని నరేంద్ర మోడీ నోటి వెంట ఒక్క ముక్క రాలేదు, స్వయంగా పరిస్థితిని తెలుసుకొనేందుకు అక్కడకు వెళ్లలేదు. తమ రాష్ట్రంలో శాంతి నెలకొల్పాలని కోరుతూ ఢిల్లీ వచ్చిన ఆ రాష్ట్రానికి చెందిన వివిధ పార్టీల ప్రతినిధులను కూడా కలుసుకొనేందుకు అవకాశం ఇవ్వలేదు. అమెరికా, ఈజిప్టు వెళ్లి సుభాషితాలు చెప్పి వచ్చారు. సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించేందుకు ఫ్రెంచి అధ్యక్షుడు మాక్రాన్ మంగళవారం నాడు దేశంలోని 220 మంది మేయర్లతో (స్థానిక సంస్థల అధిపతులు) సమావేశం కానున్నట్లు వార్తలు వచ్చాయి. అల్జీరియా ఫ్రెంచి వలసగా ఉన్న కాలంలో ఫ్రెంచి దళాలు జరిపిన దారుణ మారణకాండలు ఇప్పటికీ గుర్తుకు వస్తాయి. అనేక మంది అల్జీరియన్లు ఫ్రాన్స్‌లో స్థిరపడ్డారు. అలాంటి కుటుంబానికి చెందిన వాడే గత నెలలో పోలీసుల చేతిలో మరణించిన నహేల్. వలస వచ్చిన ఆఫ్రికా అరబ్బులు, ఇతరులు అంటే ఫ్రెంచి అధికార యంత్రాంగానికి చిన్న చూపు, నేరగాళ్లగా చూస్తారు. వారితో మమేకం కావటానికి బదులు దమనకాండ ప్రదర్శిస్తారు. అందుకే వారు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో తరచూ వివాదాలు జరుగుతుంటాయి. పశ్చిమ దేశాలలో అమెరికా తరువాత ఫ్రాన్స్‌లోనే పోలీసుల చేతుల్లో ఎక్కువ మంది మరణిస్తున్నారు. ఉక్రెయిన్ సంక్షోభం, ఆర్థిక దిగజారుడు పరిణామాలు, వలసదారుల అంశాల మీద ఐరోపా దేశాల్లో పరిస్థితి దిగజారుతోంది. ఇటువంటి స్థితిలో జనంలో ఉన్న అసంతృప్తి ఇలాంటి ఉదంతాలు జరిగినపుడు ఊహించని రీతిలో వెల్లడౌతుంది. ఫ్రాన్స్ ఆందోళనకు పూర్వరంగమిదే. నహేల్ హత్య ఊహించని ఉదంతమైనా దానికి ప్రతికూల స్పందన గూడు కట్టుకున్న అసంతృప్తికి నిదర్శనం. ఇటీవలి కాలంలో ఫ్రెంచి అధినేత మాక్రాన్ తమకు మరింత వ్యూహాత్మక స్వయం నిర్ణయాధికారం ఉండాలని, ప్రపంచ వ్యవస్థలో బహుళ నాయకత్వం ఉండాలని గట్టిగా చెబుతున్నారు. ఇది అమెరికా గురించే అన్నది స్పష్టం. మాక్రాన్‌ను దారిలోకి తెచ్చుకొనేందుకు పెత్తందారీ ఏకఛత్రాధిపత్యం చెలాయించాలని చూస్తున్న శక్తుల హస్తం కూడా తాజా కొట్లాటల వెనుక ఉండవచ్చని కొందరు అనుమానిస్తున్నారు. అమెరికాకు నచ్చని వైఖరిని తీసుకున్నపుడల్లా ఫ్రాన్స్‌లో కొట్లాటలు జరగటాన్ని బట్టి ఇలా అనుమానించాల్సి వస్తోందని చెబుతున్నారు. అందువలన ఇది ఒక్క ఫ్రాన్స్‌కే కాదు, ఐరోపా సమాఖ్యకు, దేశాలకు ఒక హెచ్చరిక అని చెప్పవచ్చు. ఐరోపాలో ఇటీవలి కాలంలో ముస్లిం వ్యతిరేక వైఖరితో ఉన్న పచ్చిమితవాద శక్తులు రెచ్చిపోతున్నాయి. ఫ్రాన్స్ కొట్లాటల్లో పాల్గొన్నది వలస వచ్చిన లేదా ఎప్పటి నుంచో అక్కడ స్థిరపడిన ముస్లింలు, అరబిక్ లేదా ఆఫ్రికన్ దేశాల నుంచి వలస వచ్చిన వారని చెబుతున్నారు. తాజా పరిణామాల గురించి మీడియాలో చర్చ జరుగుతున్నది. ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే పోలీసులకు మరింత శిక్షణ అవసరమని, జాతి వివక్ష అంశాన్ని పరిష్కరించాలని, పేదలు-ధనికుల మధ్య పెరిగిన అంతరాన్ని తగ్గించాలని, నిరుద్యోగం పెరుగుదల గురించి సూచనలు చేస్తున్నారు. నిజానికి ఇవి కొత్తవి కాదు. ఎప్పటి నుంచో ఉన్నవే. ప్రపంచీకరణ తెచ్చిన సంక్లిష్ట సమస్యలు ఏడాదికేడాది పెరుగుతున్నాయి. అమెరికా, ఐరోపా ధనిక దేశాలు ప్రపంచీకరణ క్రమంలో ఉత్పత్తి ఖర్చు అధికంగా ఉందనే కారణంతో ఇతర దేశాల నుంచి పారిశ్రామిక వస్తువులను దిగుమతి చేసుకొని సేవారంగం మీద కేంద్రీకరించాయి. ఈ విధానంతో నిరంతర వృద్ధి సాగదని తేలింది. ప్రపంచ అభివృద్ధిలో అసమతూకానికి దారి తీసింది, ప్రపంచీకరణకు వ్యతిరేకతను పెంచింది. కరోనా, ఉక్రెయిన్ సంక్షోభం సమస్యల తీవ్రతను వేగతరం కావించింది. ఆర్థిక మందగమన ప్రతికూల పర్యవసానాలు పేద, మధ్య తరగతి మీద భారాలను మోపుతున్నాయి. స్థిరమైన ఉపాధి, అవసరాలకు అనుగుణంగా పెరిగే రాబడి, కుటుంబ జీవనం సంతోషంగా ఉంటుందనే అంశాల మీద ఆశలను తుంచివేస్తున్నది. వీటికి జాత్యహంకారం కూడా తోడైతే ఇక చెప్పనవసరం లేదు. గడచిన ఐదు దశాబ్దాల్లో ప్రపంచీకరణ తెచ్చిన మార్పు ఫ్రాన్సులోనూ ఇతర పశ్చిమ దేశాల్లోనూ అనేక పరిణామాలు, ఉద్యమాలు, ఆందోళనలకు దారి తీసింది. పెట్టుబడిదారీ విధానం విఫలమైందనే అభిప్రాయం రోజురోజుకూ బలపడటానికి దారితీస్తోంది. గత రెండు దశాబ్దాల్లో ఏ నేతా ఎదుర్కోనటువంటి తీవ్ర సవాలును మాక్రాన్ ఎదుర్కొంటున్నట్లు కొందరు విశ్లేషించారు. పార్లమెంటులోని 577 స్థానాలకు గాను మాక్రాన్ నాయకత్వంలోని రినైజాన్స్ పార్టీకి 251 సీట్లే ఉన్నాయి. రెండవ సారి ఎన్నికైనపుడు సంపూర్ణ మెజారిటీ రాకపోవటంతో ద్వితీయ రౌండ్‌లో మితవాది మారినే లీపెన్ మీద 58 శాతం ఓట్లతో గెలిచాడు. మరో నాలుగు సంవత్సరాలు అధికారంలో కొనసాగేందుకు పార్లమెంటులో ప్రతిపక్షాల సహకారంతోనే గట్టెక్కే అవకాశం ఉంది. వచ్చే ఏడాది జరగనున్న పారిస్ ఒలింపిక్స్ సందర్భంగా శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా మక్రాన్ ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# ప్రశ్నా - పరాభవమా ?

'ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయి. ఈ దాడులను ప్రశ్నించిన వారి నోళ్ళు నొక్కుతున్నారని హక్కుల సంఘాల వారు అంటున్నారు. దీనికి మీ సమాధానం ఎంత మరిచిపోదామన్నా, మరువడం కుదరడం లేదు. పగలైనా, రేయైనా, కలలో ఉన్నా, మెలకువలో ఉన్నా అదే చిత్రం విచిత్రంగా పదే పదే కళ్ళ ముందు త్రిడి ఎఫెక్టుతో తారట్లాడుచున్నదే.

అధినేతగా ఎక్కడా, ఏనాడూ పత్రికా సమావేశం పెట్టని మేము, ఇప్పుడు ఇలా కన్నంలో దొంగలా పట్టుబడవలసి వచ్చిందే.

మయసభ నందు భంగపడిన సుయోధనుని చూసి పాంచాలి పక్కున నవ్వినట్టు, అమెరికా జర్నలిస్టు సబ్రినా సిద్దిఖీ సంధించిన ప్రశ్న మా పతనానికి ఓ కారణం కాదు కదా? ఏమా విధి వైపరీత్యము?

అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ మా గౌరవార్థం ఇచ్చిన విందుకు మేమేల పోవలె. పోయితిమి పో. వారితో కలసి వైట్‌హౌస్ ఒత్తిడి మేరకు ఈ విలేకరుల సమావేశమునకు మొహమాటముతో ఏల అంగీకరించవలె. అంగీకరించితిని పో. ఆ సమావేశమునకు సదరు సబ్రినా సిద్దిఖీ ఏల రావలె? వచ్చినది పో. రాజకీయ వ్యవస్థకే ఆయువుపట్టు వంటి ఆ ప్రశ్ననే ఏల సంధించవలె.

ఊహించని ప్రశ్నకు మా నుండి లిప్తపాటున వచ్చిన సమాధానం.

'అలా అంటున్నారా. ఆశ్చర్యపోతున్నాను. ప్రజలు అడగరే. భారత్ ప్రజాస్వామ్య దేశం. భారత్ -అమెరికా డిఎన్‌ఎ లోనే ప్రజాస్వామ్యం ఉంది. ప్రజాస్వామిక విలువల్లో కుల మత వయోబేధపరంగా భారతదేశంలో వివక్షలేదు.'

మా హృదయమేగా ఆ మాటలు మాట్లాడింది. పైపై పెదాలు కాదుగా. అయినా ఆ క్షణాన మా ముఖమెందుకు అంతగా పాలిపోయింది. దర్పణంలేక పోయినా వివర్ణమైన మా మోము మాకు స్పష్టంగా గోచరించిందే. అవును మా అంతరంగానికి అందని పరిణామమేదో జరుగుతున్నది.

ఇంతకీ ఆమె ఎవరు? పాకిస్తాన్ మూలాలు ఉన్న అమెరికా వాసి. వాషింగ్టన్, గార్డియన్ పత్రికల్లో పనిచేసిన ఘన అనుభవమున్ననేమి? ఆమె స్త్రీయే. అవును స్త్రీయే. ఒక పక్క పాకిస్థానీ మూలాలు. మరో పక్క స్త్రీ. ఈ రెండు కారణాలు చాలు. మా అనుచరగణం వెంటబడి వేధించడానికి. హా..హా..హా...!

మా వారు ప్రభువును మించిన ప్రభు భక్తులని ఆమె ఎరుగరుగాక ఎరుగరు. వారి వికృత విశ్వరూపం చూసి ఎందరెందరో తోకముడిచి మా పంచకు చేరి మా భజన చేసినవారే.

మా భీకర సహచర గణం సాటిలేని అద్వితీయ బూతు పంచాంగంతో ట్రోలింగ్ చేస్తూ ఎవ్వరిపైనైనా ఇట్టే లంఘించగలదు. ఈ అంశంలో వారి సృజనశీలత అపారమైనది సుమా. మాపై విమర్శలు సంధించిన వారిని పురెకు తోచినట్టు అనడం లేదా మేం వినడం లేదా.

కానీ ఇది ఏమి? ఎంతగా సమర్థించు కుందామనుకున్నా కొంగున కట్టిన నిప్పువలె మమ్ములను ఈ అంశము వదలక లోలోన దహించుచున్నదేమి.

## పంచ్ ప్రభాకర్ రెడ్డి దళితుల పై చేసిన వ్యాఖ్యలకు నిరసన

**నరసరావుపేటలో ఎస్సీ సెల్ నాయకులు అధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి,పంచ్ ప్రభాకర్ రెడ్డి చిత్రపటాల దగ్ధం**

**దళితుల నిరసనకు సంఘీభావం తెలిపిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**

**దళిత ద్రోహి జగన్ రెడ్డి దిగిపోవాలంటే నినాదాలు... దళితుల పై దాడుల్లో దేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానం**

**పంచ్ ప్రభాకర్ రెడ్డి దళితుల పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

**పంచ్ ప్రభాకర్ రెడ్డి పద్ధతి మార్చుకోకపోతే పశువు చర్మం వలసినట్టు నీ చర్మం వలిచేస్తామని ఎస్సీ నాయకులు హెచ్చరిక**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 5 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణంలో టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు పంచ్ ప్రభాకర్ రెడ్డి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య,టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ పంచ్ ప్రభాకర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డిని ప్రోత్సహించిన జగన్ మోహన్ రెడ్డి చిత్రపటాలను దగ్ధం చేశారు.దళిత ద్రోహి జగన్ రెడ్డి దిగిపోవాలంటే నినాదాలు చేస్తూ పంచ్ ప్రభాకర్ రెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.దళిత నాయకుల నిరసనకు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు సంఘీభావం తెలిపి నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ.. .దళిత ద్రోహులు జగన్మోహన్ రెడ్డి,పంచ్ ప్రభాకర్ రెడ్డి రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,కాపు,మైనార్టీలను కులం పేరుతో దూషించడం దుర్మార్గమన్నారు.పంచ్ ప్రభాకర్ రెడ్డి అమెరికాలో ఉన్న సంస్కారహీనుడని రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్న వ్యక్తులను దూషించి,రాజ్యాంగబద్ద పదవుల్లో ఉన్న వ్యక్తులకు కులాలను ఆపాదించిన నీచుడని మండిపడ్డారు.ఈ రోజు బలమైన శక్తులుగా ఎదుగుతున్న దళిత బిడ్డలు వర్ల రామయ్య,మహాసేన రాజేష్ లను కులం పేరుతో దూషించి అగ్రవర్ణ ఆధిపత్యాన్ని చాటుకోవడాన్ని తప్పుపట్టారు. ప్రభాకర్ నేర ప్రవృత్తి కలిగినవాడని అమెరికాలో అతని పై అనేక కేసులు ఉన్నాయని నేరస్తులందరినీ వైసీపీ పార్టీ పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తుందని మండిపడ్డారు.పంచ్ ప్రభాకర్ పద్ధతి మార్చుకోకపోతే దేహశుద్ధి చేస్తామని హెచ్చరించారు.పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాయకుడు సాతులూరి కుమార్ మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దళితులు వేనవామలని చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక 27 దళిత పథకాలను రద్దు చేసి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి ఎస్సీల ఆర్థికాభివృద్ధిని కుంటుపరిచారన్నారు.జగన్ రెడ్డి పాలనలో దళితుల పై దాడులు,దళిత మహిళల పై అత్యాచారాలు,దళితులను చంపి డోర్ డెలివరీలు నిత్య కృత్యాలయాయని ఆవేదన వ్యక్తం చేశారు.వైసీపీ ఎన్నారై వింగ్ ప్రెసిడెంట్ పంచ్ ప్రభాకర్ రెడ్డి వర్ల రామయ్య,మహాసేన రాజేష్ ను కులం పేరుతో దూషించమని జగన్మోహన్ రెడ్డి ప్రోత్సహిస్తున్నాడన్నారు. పంచ్ ప్రభాకర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి చెప్పాడని దళితుల గురించి రెచ్చిపోయి మాట్లాడితే మా పల్లెల్లో పశు చర్మం వలచినట్టు నీ చర్మం వలసి బుద్ధి చెప్తామని హెచ్చరించారు.నీకు దమ్ముంటే ఆంధ్రకు వచ్చి దళితుల గురించి మాట్లాడి తిరిగిపోవాలని చవట దద్దమ్మలా సెల్ఫీ వీడియోలో మాట్లాడడం కాదు ఆంధ్రకు వచ్చి మాట్లాడాలని సవాల్ చేశారు.రెడ్డి సామాజిక వర్గ నేతలు ఎస్సీ జాతిని,ఎస్సీ నాయకులను కించపరుస్తూ మాట్లాడితే వైసీపీలో ఉన్న ఎస్సీ నాయకులు నోరు మెదపకపోవడం దేనికి సంకేతమని ప్రశ్నించారు.దళితులు అంటే వైసీపీకి మొదటి నుంచి చులకన భావమని మాస్క్ అడిగిన పాపానికి దళితుడైన డాక్టర్ సుధాకర్ ను టెర్రరిస్ట్ కంటే దారుణంగా చొక్కా విప్పించి నడిరోడ్డు మీద కొట్టుకుంటూ తీసుకెళ్లారన్నారు. చంద్రబాబు నాయుడు ఎర్రగొండపాలెం పర్యటన అడ్డుకోవడానికి మంత్రి స్థానంలో ఉన్న ఆదిమూలపు సురేష్ చేత చొక్కా విప్పించి నడిరోడ్డు మీద తిప్పారని అగ్రవర్ణ ద్వితీయ శ్రేణి నాయకులు మాత్రం దర్జాగా తిరిగారని దళితుడు కాబట్టే సురేష్ చొక్కా ఇప్పించి అవమానించారన్నారు.అవమానాన్ని భరిస్తూ వైసీపీలో పదవుల అనుభవించడం కంటే మన అభిప్రాయాలను గౌరవించే తెలుగుదేశం పార్టీలోకి వైసీపీ దళిత నాయకులు రావాలని సాతులూరి కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్ మాట్లాడుతూ.....దేశంలోనే దళితుల పై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని ఆవేదన చెందారు.13 జిల్లాల్లో నిత్యం ఏదో ఒక మూల దళితుల పై దాడులు జరుగుతూనే ఉన్నాయని గుర్తు చేశారు.అనంతపురం జిల్లాలో దళిత పోలీస్ అధికారి పై ఒత్తిడి పెంచి ఆత్మహత్య చేసుకునేలా చేశారని మండిపడ్డారు.దళిత శాసన సభ్యుడైన బాల వీరాంజనేయ స్వామి పై అసెంబ్లీలో దాడి చేశారని దళితులకు ఎక్కడ రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రోజు జగన్ మోహన్ రెడ్డి అనే దుర్మార్గుడు పంచ్ ప్రభాకర్ రెడ్డి అనే గజ్జి కుక్కను జగన్మోహన్ రెడ్డి దళితులకు చేస్తున్న అన్యాయం గురించి దళితులకు తెలియజేస్తున్న దళిత నాయకులు వర్ల రామయ్య, మహాసేన రాజేష్,ఎమ్.ఎస్ రాజులను కులం పేరుతో దూషించడం దుర్మార్గమన్నారు. జగన్మోహన్ రెడ్డి పంచ్ ప్రభాకర్ రెడ్డి పద్ధతి మార్చుకోకపోతే ప్రజాక్షేత్రంలో దేహశుద్ధి చేస్తామని కొట్టా కిరణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుంపటి రవి,జి.పి కుమార్,చింతిరాల బాలు,గిద్దల వెంకటేశ్వర్లు,పెరికాల రాయప్ప, మతంగి బంగారం,కొర్నేపాటి మధు,కొండెపోగు సునీల్,కొండా వీరయ్య,జరుగుమల్లి చెన్నయ్య, మద్దుమాల రవి,శానం శ్రీనివాసరావు, బడుగు జాకబ్ రాజు,గొట్టిపాటి బాబురావు,రాయి సుబ్బారావు,అడపా రాజు, ఏసుబాబు, మేళం దాస్,వడియాల పోతురాజు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి కొబ్బరి మొక్కలు పంపిణీ చేసిన జన సైనికులు



ప్రజా పాలన జూలై 5 గోకవరం: మండలం కృష్ణుని పాలెం గ్రామ పంచాయితీ ఆర్ %ఌ% ఆర్ కాలనీ లో జనం కోసం జనసేన 574వ రోజు భాగంగా జనసేన వనరక్షణ ద్వారా ప్రతి ఇంటికి కొబ్బరి మొక్కలు పంపిణీ కార్యక్రమం లో. 350 కొబ్బరి మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. నేటి వరకు నియోజకవర్గం లో మొత్తంగా 5000 కొబ్బరి మొక్కలు పంపిణీ చేశామని నియోజవర్గ ఇన్చార్జి పాఠం శెట్టి దంపతులు తెలిపారు. జనం కోసం జనసేన 575వ రోజు రేపు మధ్యాహ్నం 1 గంట నుండి రాత్రి 9:30 గంటల వరకు కిర్లంపూడి మండలం ముక్కొల్లు పంపిణీ కార్యక్రమము కొనసాగించడం జరుగుతుందని పాఠం శెట్టి సూర్యచంద్ర శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో చారపు వెంకట రాయుడు, మరిశే రామకృష్ణ , కరిబండి సాయి పవన్ , ఆర్%ఌ%ఆర్ కాలనీ తైలం రమేష్ , చామకూరీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతంలో పుట్టి భారత క్రికెట్ జట్టుకు ఎంపికైన అమ్మాయి

అనంతపురం, జూలై 5, :మనదేశంలో క్రికెట్‌కి ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ఇక ఐపీఎల్ సీజన్ వచ్చిందంటే రెప్ప వాల్చకుండా క్రికెట్ మ్యాచ్‌లు చూడటంలో మునిగిపోతారు క్రికెట్ అభిమానులు. అయితే ఎవరైన క్రికెటర్ కావాలనుకుంటే మాత్రం ఆ స్థాయికి వెళ్లడం మాములు విషయం కాదు. క్రికెటర్ అవ్వాలని చాలామంది యువకులు ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ అందులో కొందరికి మాత్రమే అవకాశాలు వస్తాయి. ఇక కొంతమంది అమ్మాయిలు కూడా భారత జట్టులో చోటు సంపాదించుకునేందుకు శ్రమిస్తారు. కానీ ఓ క్రికెటర్ కావాలంటే మాత్రం చాలా ఖర్చుతో కూడుకున్న విషయం. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను చూస్తే ఓ క్రికెటర్ అవ్వాలంటే వారు బాగా డబ్బున్నవారై ఉండాలి. ఇలాంటి వారికే ఎక్కువగా అవకాశాలు ఉంటాయి. అందుకే చాలా మంది భారత జట్టుకి ఎంపిక కావడం చాలా కష్టమైన విషయం అని చెబుతారు. అయితే గ్రామీణ ప్రాంతంలో పుట్టి తాటి మట్టలతో చిన్నప్పుడు క్రికెట్ ఆడిన ఓ అమ్మాయి ఏకంగా భారత మహిళల సీనియర్ జట్టుకు ఎంపిక అయ్యింది. ఆమె పేరే అనుష. చిన్నప్పుడు తాటిమట్టలతో క్రికెట్ ఆడిన ఈ అమ్మాయి నేడు అంతర్జాతీయ క్రికెటర్‌గా అరంగేట్రం చేసింది.వివరాల్లోకి వెళ్తే అనుష స్వస్థలం అనంతపురం జిల్లా నార్పల మండలం బండ్లపల్లి గ్రామం. ఈమె తల్లిదండ్రులు మల్లిరెడ్డి, లక్ష్మీదేవి. తండ్రి వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. అనుషకు చిన్నప్పటి నుంచే క్రికెట్ ఆటపై ఆసక్తి ఉండేది.మారుమూల గ్రామంలో పుట్టిన ఈమెకు సరైన వసతులు లేనప్పటికీ కూడా తన తల్లిదండ్రులు కోచ్‌ల సహాయంతో క్రికెట్ నేర్చుకుంది. అనంతపురం ఆర్డీటీలో క్రికెట్ శిక్షణ తీసుకుంది పట్టుదలతో కృషి చేసి జిల్లాస్థాయి క్రికెట్‌లో తన సత్తా చాటింది. స్పిన్ బౌలింగ్, బ్యాటింగ్‌లో మెరిపిస్తూ సెలక్టర్ల దృష్టిలో పడింది.చివరికి భారత మహిళల సీనియర్ జట్టుకు ఎంపిక అయ్యింది. అంతర్జాతీయ మహిళా క్రికెట్ కు అనంతపురం రైతు బిడ్డ ఎంపిక కావడం పట్ల ఆమె తల్లిదండ్రులు, జిల్లా వాసులు, క్రికెట్ కోచ్?లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.2019లో వచ్చిన "కౌసల్యకృష్ణమూర్తి" సినిమాలో.. హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ గ్రామీణ ప్రాంతం నుంచి క్రికెటర్ అయినట్లు.. అనూష కూడా అంతర్జాతీయ క్రికెట్ లో ఆడేందుకు ఎంపిక కావడం చాలా గొప్ప విషయం. జులై 9న బంగ్లాదేశ్‌తో జరిగే 3వన్డేలు, 3 టీ20 మ్యాచ్?లలో ఆడనుంది అనూష. ఇక జులై 6న మహిళా జట్టుతో కలిసి ఆమె బంగ్లాదేశ్‌కు పయనం కానుంది.

## సాగురైతులకు ప్రభుత్వం 10వేలు ఇవ్వాలి: సిపిఐ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి తాతయ్య



గుడివాడ : తెలంగాణా ప్రభుత్వ మాదిరి రాష్ట్ర ప్రభుత్వం సాగు రైతులకు పంటను వేసుకునేందుకు రూ.10వేలు ఇవ్వాలని సిపిఐ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి రాష్ట్ర రైతు సంఘం నాయకలు టి. తాతయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక గౌరిశంకరపురంలోని సిపిఐ కార్యాలయంలో రైతు నాయకుడు గుడిపూడి బాబురావు అధ్యక్షతన రైతు సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబుతో కలిసి జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి తాతయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విధానాల వల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు 2.45 లక్షల రుణ భారంతో ఉనరన్నారు. దేశంలోనే మన రాష్ట్రం రైతుల ఆత్మహత్యలలో 3వ స్థానంలో ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉన్నాయన్నారు. కనీస మద్దతు ధరలు లేక రైతులు పండించిన పంటను అమ్ముకోలేకపోతునరన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు, రైతుసంఘాల విన్నతులు పట్టించుకోకుండ మద్దతు ధరల గ్యారంంటి చట్టం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడం భాదరకరమన్నారు. రైతుల కోసం దశలవారీ ఉద్యమానిక రైతు సంఘం సిద్దంగా ఉందన్నారు. జూలై 26 నుండి 30వరకు విజయవాడలో రైతులు సామూహిక దీక్షలు జూలై 31 నిరవధిక దీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అనతరం దశలవారి ఉద్యమాల బ్రోచరును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకలు సిహెచ్ సత్యనారాయణ, ఎం.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువతతోనే నవభారతం సాధ్యం



నరసాపురం, జూలై 5 (ప్రజాపాలన ప్రతినిధి) : యువతతోనే నవభారతం సాధ్యమని నరసాపురం సబ్ కలక్టర్ ఎం. సూర్యతేజ అన్నారు. భారత ప్రభుత్వ క్రీడా మరియు యువజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, నెహ్రూ యువకేంద్రం పశ్చిమగోదావరి, మరియు నరసాపురం వై.ఎన్. కళాశాలల సంయుక్త అద్వర్యంలో యువ ఉత్సవ్ 2023 కార్యక్రమం బుధవారం స్థానిక వై.ఎన్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువతకు అమ్రిత్ కాల్ యొక్క పంచ్ ప్రాణ్ అనే థీమ్ పెయింటింగ్, రైటింగ్, మొబైల్ ఫోటోగ్రఫీ, ఉపన్యాస మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ మాట్లాడుతూ యువత చేతుల్లోనే దేశ భవిత ఉందని వారి శక్తిని సరైన మార్గంలో ఉపయోగించడం ద్వారా భారతదేశాన్ని అగ్రగామిగా నిలపవచ్చని అన్నారు. యువత వారి నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుని ప్రతిభను ప్రదర్శించడానికి ఇలాంటి యూత్ ఉత్సవాలు చక్కటి వేదికలని అన్నారు. మునిసిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీవెంకట రమణ మాట్లాడుతూ యువతలోని ప్రతిభను వెలికితీసి వారిలో ఉత్తేజం నింపటానికి యువ ఉత్సవాలు వంటి వివిధ కార్యక్రమాలలో యువతను నిమగ్నం చేయడం ద్వారా జాతీయస్థాయి వరకు తమతమ ప్రతిభతో ప్రదర్శించడానికి ఉపయోగపడతాయని అన్నారు. ఈ యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని నెహ్రూ యువకేంద్ర సహకారంతో నిర్వహించడం ఎంతో సంతోషాన్నిస్తుందని విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు మానసికోల్లోసాన్ని ఇస్తాయని అన్నారు. ఈ యువ ఉత్సవ్ లో పాల్గొన్న యువతను ఆమె అభినందించారు. వై.ఎన్ కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువకేంద్ర అధికారి దూలం కిషోర్, కళాశాల గవర్నమెంట్ బాడీ మెంబర్లు చక్రవధానుల రెడ్డప్ప ధవేజీ, ఆర్.వి సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏపివి. అప్పారావు, కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ కనకారావు, కమ్యూనిటీ సెంటర్ కోఆర్డినేటర్ బి.ఎన్ఎస్.వి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ యస్ యాకోబు, షేక్ అలీషా, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు, ఎన్.డి.ఆర్ ఎఫ్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెటర్నరీ హాస్పిటల్‌లో జులై 6న వరల్డ్ జునోసిస్ డే

గుడివాడ : స్థానిక పశుసంవర్ధక శాఖ పశు వైద్యశాలలో ఈ నెల 6వ తేదీ వరల్డ్ జునోసిస్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వైద్యశాల ఉప సంచాలకులు డాక్టర్ పి.రత్నశ్రీ తెలిపారు. బుధవారం అమె విలేకర్లుతో మాట్లాడుతూ గురువారం జునోసిస్ డే సందర్భంగా పశువైద్యశాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని గుడివాడ పరిసర ప్రాంతాల కుక్కల పెంపకం దారులు సద్వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## న్యాయవాదులు విధులు బహిష్కరణ



గుడివాడ : సీనియర్ న్యాయవాది విజయవాడకు చెందిన ఎస్.బాలగోపాల్‌పై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవలని కోరుతూ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ అధ్వర్యలో విధులు బహిష్కరించారు. బుధవారం ఏలూరురోడ్డులోని కోర్టు భవనముల సముదాయం ముందు న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంటకరమణ, ఉపాధ్యక్షులు చోరగుడి కుటుంబరావులు మాట్లాడుతూ సీనీయర్ న్యాయవాది బాలగోపాల్ పై దాడి చేసిన వారిని కఠిణంగా శిక్షించాలన్నారు. న్యాయవాదులకు ప్రోటక్షణ్ యాక్టను తక్షణమే అములు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు మహమ్మద్ రఫీ, అజయ్‌బాబు, జి రమేష్‌మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి ఐఐటి సమీపంలో రోడ్డు ప్రమాదం



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్. తిరుపతి ఐఐటి సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు బైక్లు ఢీకొట్టడంతో ఈ సంఘటన జరిగింది. ఈ ప్రమాదంలో రామాపురం ఎస్టి కాలనీ చెందిన లక్ష్మయ్య అక్కడక్కడ దుర్మరణం చెందారు. లక్ష్మయ్య సమీప బంధువైన వెంకటేశ్వర్లు వెంకటగిరి సమీపంలోని కుర్జా గుంతకుచెందిన వ్యక్తి మరియు నాగంపల్లి గ్రామానికి చెందిన రామ్మోహన్ అనే వ్యక్తి ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి వాళ్ల పరిస్థితి విషమంగా ఉందని హాస్పిటల్ కుతరలించారు. ఏర్పేడు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

# సింహభాగం కోసం పవన్ ఆశలు

కాకినాడ, జూలై 5, :తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఉమ్మడి జిల్లాల్లో ఏ పార్టీకి అత్యధిక సీట్లు వస్తే ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వస్తుందని సర్వత్రా చర్చ జరుగుతోంది. రెండు జిల్లాలు కలిపి 34 అసెంబ్లీ స్థానాలను కలిగి ఉన్నాయి. ఇది ఆంధ్ర అసెంబ్లీలోని మొత్తం సీట్ల సంఖ్యలో ఐదవ వంతు. కాబట్టి, ప్రతి రాజకీయ పార్టీ ఈ జిల్లాల్లో గరిష్ట సంఖ్యలో సీట్లను కైవసం చేసుకోవడంపై దృష్టి పెడుతుంది. ఇప్పుడు ఈ రెండు జిల్లాలు ఎన్ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీకి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సారథ్యంలోని జనసేన పార్టీకి మధ్య హోరాహోరీగా మారబోతున్నాయి. అయితే ఈ ప్రాంతంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా తన పట్టును నిలుపుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ జిల్లాల్లో టీడీపీకి బలమైన క్యాడర్ బేస్ ఉంది, పొత్తు కుదిరినా జన సేనకు మొత్తం గ్రౌండ్‌ను కేటాయించదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మరోవైపు ఆంధ్రా రాజకీయాలపై పట్టు సాధించాలంటే తనకు కీలకమైన ఈ రెండు జిల్లాల్లో మెజారిటీ సీట్లను కైవసం చేసుకోవాలని పవన్ కళ్యాణ్ చాలా భావిస్తున్నట్లు



తెలుస్తోంది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పవన్ కళ్యాణ్ వారాహి యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్‌తో పాటు, ఆయనకు అక్కడ బలమైన కాపు ఓటు బ్యాంకు కూడా ఉంది. కాబట్టి, ఈసారి జనసేన మెజారిటీ స్థానాల్లో పోటీ చేస్తే మలుపు తిరుగుతుందని ఆయన ధీమాగా ఉన్నారు. అందుకే అధికార పార్టీకి ఒక్క సీటు కూడా రానివ్వనని శపథం చేశారు. అయితే గోదావరి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో టీడీపీ కూడా చాలా పటిష్టంగా ఉంది. పవన్ ఇక్కడ గరిష్ఠ సీట్లు డిమాండ్ చేస్తే చంద్రబాబుకు గడ్డు పరిస్థితి ఎదురవుతుంది. ఒకవేళ జేఎస్పీకి ఎక్కువ సీట్లు ఇస్తే, ఆ పార్టీ సీనియర్ నేతల నుంచి ఆయన తీవ్ర తిరుగుబాటును ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే ఇప్పుడు గోదావరి జిల్లాల్లో రెండు పార్టీల మధ్య పొత్తు ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది.

రెండు జిల్లాల్లో 20 శాతం

ఇంకా ఎన్నికలకు పది నెలల సమయం ఉన్నా ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయం ఇప్పట్నుంచే వేడెక్కుతోంది. జనసేనాని పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ప్రారంభించడం, గోదావరి జిల్లాల్లో విస్తృతంగా పర్యటిస్తూ అధికార పార్టీ మీద ఘాటైన విమర్శలు చేయడం ఎన్నికల సీజన్‌ను తలపిస్తున్నాయి. పవన్‌పై మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ప్రతి విమర్శలు చేయడం, ఓ దశలో స్వయంగా ముఖ్యమంత్రి జనసేనానిఇ పెళ్ళిళ్ల గురించి మాట్లాడటం.. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్ పాలిటిక్స్‌ను రసకందాయంగా మారుస్తున్నాయి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న 34 సీట్లలో ఒక్కటి కూడా వైసీపీకి దక్కనివ్వ బోమని చెబుతున్నారు. తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందా? పొత్తులతో ముందుకు వెళ్తుందా అనే విషయమై ఆయన క్లారిటీ ఇవ్వడం లేదు. వైకాపాను గెలవనివ్వబోమని చెప్పడమంటే, అన్ని సీట్లకూ తాము పోటీ చేయడం కాదనే వాదన కూడా వినిపిస్తోంది. గోదావరి జిల్లాల్లో మొత్తం 34 సీట్లు ఉన్నాయి. రాష్ట్ర అసెంబ్లీలో 20 శాతం సీట్లు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలే అందిస్తున్నాయి. సాధారణంగా గోదావరి జిల్లాల్లో ఎక్కువ సీట్లు గెలుచుకునే పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందనే ప్రచారం ఉంది. గత ఎన్నికలన్నీ ఈ విషయాన్నే ధృవీకరించాయి. ఈ జిల్లాల్లో కాపుల తర్వాత ఎస్సీ సామాజికవర్గానిదే పై చేయి. అందుకే కొన్ని నియోజకవర్గాలు ఎస్సీలకు రిజర్వ్ అయి ఉంటాయి. దాదాపు అన్ని నియోకవర్గాల్లో కాపులు నిర్ణయాత్మక శక్తిగానే ఉంటారు. అందుకే పవన్ కళ్యాణ్ కూడా తన వారాహి యాత్రలో గోదావరి జిల్లాల మీదే ఎక్కువగా దృష్టి కేంద్రీకరించారు. 34 సీట్లూ వైకాపాకు దక్కనివ్వనని ఆయన ఘంటాపథంగా చెబుతున్నారు. టీడీపీ, జనసేన పొత్తు కుదిరితే ఈ జిల్లాల నుంచే జనసేన ఎక్కువ సీట్లను డిమాండ్ చేయవచ్చనే వాదన వినిపిస్తోంది. రెండు పార్టీలు కలిసి గోదావరి జిల్లాల్లో 25 సీట్లు సాధించి, రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో 65 సీట్లు దక్కించుకున్నా అధికారం చేజిక్కించుకోవచ్చనేది ఇరు పార్టీల అగ్రనాయకుల ఆలోచనగా ఉన్నట్లు సమాచారం. నారా లోకేష్ యువగళం పాదయాత్ర, తెలుగుదేశం నేతల బస్సు యాత్రలకు, గోదావరి జిల్లాల్లో పవన్ మ్యాజిక్ కూడా తోడైతే అధికారం సులువుగానే దక్కవచ్చనేది వారి ఆలోచన. వీరికి బీజేపీ కూడా కలిస్తే వైకాపాను సులువుగా ఇంటికి పంపవచ్చనేది రాబోయే ఎన్నికల వ్యూహం కావచ్చని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## గోడకూలి నలుగురు మృతి

విజయనగరం:తమిళనాడులో విషాదం చోటుచేసుకుంది. కోయంబత్తూరులో నిర్మాణంలో ఉన్న ఓ కాలేజీ ప్రహారీ గోడ కుప్పకూలడంతో ముగ్గురు కూలీలు మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు విజయనగరం జిల్లా బాడంగి మండలం వీరసాగరం గ్రామానికి చెందినవారు. మృతులు కొల్లి జగన్నాథ్, రాపాక కన్నయ్య, నక్కల సత్యంగా గుర్తించారు. ఈ గ్రామం నుంచి ప్రతి సంవత్సరం 30 నుంచి 40 కుటుంబాలు చెన్నై ఉపాధి కోసం వెళ్తారు, గత ఐదు సంవత్సరాల నుంచి వెళ్తున్నారు, వీళ్ల ముగ్గురిపై వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి, ఆంధ్ర తమిళనాడు ప్రభుత్వాలు ఈ కుటుంబాల్ని ఆదుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## రావూరి సాహిత్యం సార్వజనీనం కావాలి: డిఆర్‌బి ప్రసాద్



గుడివాడ : జ్ఞానపీఠ్ అవార్డు గ్రహిత రావూరి భరద్వాజ రచనలు సార్వజనీకం కావాలని తెలుగు వికాస సమితి అధ్యక్షులు డి.ఆర్.బి ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక షాగులాబ్ చంద్ ప్రథమశ్రేణి గ్రంథాలయంలో తెలుగుబాషా వికాస సమితి అధ్వర్యంలో రావూరి భరద్వాజ్ 95వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ ఎంఇఓ భవిరీ శంకర్‌నాథ్‌తో కలసి డిఆర్‌బి మాట్లాడుతూ రావూరి సాహిత్యం అందరికి అదర్శంగా కావాలన్నారు. యువత అయన సాహిత్యం ద్వార ప్రజలను ఏవిధంగా చైతన్య వంతులను చేశారో తెలుసుకుని సాహిత్యపై పట్టు సాధించాలన్నారు. రావూరి భరద్వాజ స్మారక సాహితీ పురస్కారాన్ని సాహిత్యవేత్త చింతలూరి సత్యనారాయణకు అందించారు. ఈ కార్యక్రమంలో అరసవల్లి నాగాచారి, దత్తత్రేయ ప్రసాద్, ప్రభకర్, వెంకట్రావ్, గ్రంధాలయం సిబ్బంది పి.వరలక్ష్మి, టి,ప్రవల్లిక, తదితరలు పాల్గొన్నారు.

## వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టడానికి సిద్ధంగాఉన్న డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, 2023

ఢిల్లీ: భారత ప్రభుత్వం డిసెంబర్, 2019లో పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు2019ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. బిల్లు పార్లమెంటరీ జాయింట్ కమిటీ పరిశీలనకు పంపబడింది. సంయుక్త కమిటీ సంప్రదింపుల అనంతరం నివేదికను స్పీకర్‌కు సమర్పించింది. వాటాదారులు మరియు వివిధ ఏజెన్సీల అభిప్రాయాల సేకరణలను పరిగణలోకి తీసుకొని ఈ బిల్లు ఆగస్ట్, 2022లో ఉపసంహరించబడింది. భారత ప్రభుత్వం నవంబర్ 18, 2022న , డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2022 పేరుతో కొత్త ముసాయిదా బిల్లును ప్రచురించి ఈ ముసాయిదాబిల్లు పట్ల ప్రజల యొక్క అభిప్రాయాలను తెలుసుకోవడము ప్రారంభించింది. ఈ అంశంపై సమగ్రమైన మరియు వివరణాత్మక సంప్రదింపులు జరిగినాయి. ఈ విషయంలో ముఖ్యమైన గణాంకాలు క్రింది తెలియజేయబడినాయి. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టడానికి సిద్ధంగాఉన్న డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, 2023 భారత ప్రభుత్వం డిసెంబర్, 2019లో పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు2019ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. బిల్లు పార్లమెంటరీ జాయింట్ కమిటీ పరిశీలనకు పంపబడింది. సంయుక్త కమిటీ సంప్రదింపుల అనంతరం నివేదికను స్పీకర్‌కు సమర్పించింది. వాటాదారులు మరియు వివిధ ఏజెన్సీల అభిప్రాయాల సేకరణలను పరిగణలోకి తీసుకొని ఈ బిల్లు ఆగస్ట్, 2022లో ఉపసంహరించబడింది. భారత ప్రభుత్వం నవంబర్ 18, 2022న , డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2022 పేరుతో కొత్త ముసాయిదా బిల్లును ప్రచురించి ఈ ముసాయిదాబిల్లు పట్ల ప్రజల యొక్క అభిప్రాయాలను తెలుసుకోవడము ప్రారంభించింది. ఈ అంశంపై సమగ్రమైన మరియు వివరణాత్మక సంప్రదింపులు జరిగినాయి. ఈ విషయంలో ముఖ్యమైన గణాంకాలు క్రింది తెలియజేయబడినాయి. ప్రజల నుండి అందుకున్న వ్యాఖ్యలు 21,666. 46 సంస్థలు , సంఘాలు, మరియు పరిశ్రమల సంస్థలుతో వరుసగా సంప్రదింపులు జరిగాయి. భారత ప్రభుత్వంలోని 38 మంత్రిత్వ శాఖలు/ విభాగాల నుండి కూడా వ్యాఖ్యలు స్వీకరించబడ్డాయి. పైన జరిపిన సంప్రదింపులు మరియు వ్యాఖ్యల సమయంలో తెలియవచ్చిన అభిప్రాయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన అనంతరము డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ బిల్లు, 2023 ముసాయిదాను ఖరారు చేయడము జరిగినది . వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వ్యక్తిగత డేటా రక్షణ బిల్లు, 2023 ప్రవేశపెట్టడానికి సిద్ధంగా ఉంది .1,666. 46 సంస్థలు , సంఘాలు, మరియు పరిశ్రమల సంస్థలుతో వరుసగా సంప్రదింపులు జరిగాయి.భారత ప్రభుత్వంలోని 38 మంత్రిత్వ శాఖలు/ విభాగాల నుండి కూడా వ్యాఖ్యలు స్వీకరించబడ్డాయి పైన జరిపిన సంప్రదింపులు మరియు వ్యాఖ్యల సమయంలో తెలియవచ్చిన అభిప్రాయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన అనంతరము డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ బిల్లు, 2023 ముసాయిదాను ఖరారు చేయడము జరిగినది . వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వ్యక్తిగత డేటా రక్షణ బిల్లు, 2023 ప్రవేశపెట్టడానికి సిద్ధంగా ఉంది .

## నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా కిడ్నీ మార్పిడి చికిత్స: ప్రముఖ కిడ్నీ మార్పిడి నిపుణులు డాక్టర్ జి. శరత్ బాబు



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి: తమ ఆసుపత్రిలో జరిగిన కిడ్నీ మార్పిడి చికిత్సకు సంబంధించి వచ్చిన ఆరోపణల్లో ఎటువంటి నిజం లేదని, నిబంధనలకు అనుగుణంగానే సదరు కిడ్నీ మార్పిడి చికిత్సను నిర్వహించామని శరత్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ అధినేత, ప్రఖ్యాత కిడ్నీ మార్పిడి చికిత్సా నిపుణులు డాక్టర్ జి. శరత్ బాబు వెల్లడించారు. ఆసుపత్రిలో నిర్వహించిన కిడ్నీ మార్పిడి చికిత్స గురించి ఏలూరు కేంద్రంగా ఇటీవల వార్తా కథనాలు వెలువడిన నేపథ్యంలో, వాస్తవాలను వెల్లడించేందుకు సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సూర్యారావుపేటలోని శరత్స్ ఇనిస్టిట్యూట్ లో జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ జి. శరత్ బాబు మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా నిడమర్రుకు చెందిన యర్రంశెట్టి ఉదయ్ కిరణ్ కు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే కిడ్నీ మార్పిడి చికిత్స నిర్వహించామని అన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా చికిత్స పూర్తిచేశామని తెలియజేశారు. నిబంధనల ప్రకారం అన్ని పరిమితులు వచ్చిన తర్వాతే తాము కిడ్నీ మార్పిడి ఆపరేషన్ నిర్వహించామని వివరించారు.తమ ఆసుపత్రి ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డాక్టర్ శరత్ తెలియజేశారు. ఈ సమావేశంలో హాస్పిటల్ చైర్మన్ జి. వెంకట్రావు, శరత్స్ ఇనిస్టిట్యూట్ వైద్యులు డాక్టర్ ఎన్. హరిప్రసాద్, డాక్టర్ సీహెచ్ దుర్గానాథ్, డాక్టర్ జి. ప్రశాంతి పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాలపై జాతీయ స్థాయి చర్చ

విజయవాడ, జూలై 5, : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలపై జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోంది. దేశంలో మరెక్కడ లేని విధంగా ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పబ్లిక్ పాలసీ కోర్సుల్లో చర్చనీయాంశం అయ్యింది.ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు,అనలైన సుపరిపాలన అందుతోందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. 2019 అక్టోబర్ 2నప్రారంభించిన గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు కావాల్సిన పౌర సేవలన్నింటిని వారి నివాసాలకు సమీపంలో అందే ఏర్పాటు చేసింది.ప్రతి గ్రామంలో, పట్టణాల్లో ప్రతి వార్డులో కొత్తగా కార్యాలయాలను ఏర్పాటు చేసి దాదాపు లక్షా 30వేలకు పైగా ఉద్యోగులతో సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ సచివాలయాలకు అనుబంధంగా ప్రతి 50ఇళ్లకు ఒక వాలంటీర్‌ను నియమించారు. వారి ద్వారా ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.ఏపీలో అమలు చేస్తున్న సచివాలయ వ్యవస్థను ఇప్పటికే పలు రాష్ట్రాలు క్షేత్ర స్థాయిలో




పరిశీలించాయి. కేరళతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన బృందాలు సచివాలయాల పనితీరును పరిశీలించి తమ రాష్ట్రాల్లో వాటిని అమలు చేయడంపై సాధ్యా సాధ్యాలను పరిశీలిస్తున్నాయి. పొరుగున ఉన్న తెలంగాణలో సైతం ప్రతి వార్డులో ఓ సెక్రటేరియట్ తరహా కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరోవైపు సచివాలయాల ఏర్పాటుపై జాతీయ స్థాయిలో విస్తృత చర్చ జరుగుతున్నట్లు సమాచారం. దేశంలో పబ్లిక్ పాలసీ కోర్సుల్లో భాగంగా ఆలిండియా సర్వీస్ అధికారులకు, వృత్తి నిపుణులకు ప్రత్యేక కోర్సులు నిర్వహిస్తుంటారు. ఈ కోర్సుల్లో భాగంగా పిఎంఓలో పనిచేసిన మాజీ ఎఎా అధికారి ఏపీలో అమలు చేస్తున్న సచివాలయ వ్యవస్థపై, అక్కడ చదువుతున్న వారితో చర్చాగోష్టిలో పాల్గొన్నారు.ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గ్రామ, వార్డ్ సచివాలయం వ్యవస్థల మీద పలువురు అధికారులు లేవనెత్తిన సందేహాలపై ఆయన వివరణ ఇచ్చినట్లు సామాచం. గ్రామ సచివాలయ వ్యవస్థ సాధించినది ఏమిటి అనే విషయం మీద చర్చ సాగినట్లు తెలుస్తోంది. వినడానికి అందంగా, అద్భుతంగా, ప్రయోగాత్మకంగా, విజయవంతమైన విధానంగా ప్రచారం పొందినా, నాలుగేళ్లలో అది సుపరిపాలన, జవాబుదారీతనం విషయంలో గుణాత్మక ఫలితాలు నమోదు చేయలేదని స్పష్టం ఆయన తేల్చేశారట.లక్షన్నర ఉద్యోగాల కల్పన మినహా ప్రజలకు నేరుగా సేవలు అందించేలా స్వతంత్ర పాలన యంత్రాంగాన్ని నిర్మించడంలో ఆంధ్ర ప్రదేశ్ సచివాలయం వ్యవస్థ విజయం సాధించలేదు అని అభిప్రాయపడ్డారు. పౌర సేవల విషయంలో ప్రచార ఆర్భాటాల కంటే ప్రజలకు నిజమైన సేవలు ఎంతమేరకు అందుతున్నాయనే మదింపు నిజాయితీ చేయాలని పిఎంఓలో సలహాదారుగా పని చేసిన సదరు అధికారి అభిప్రాయపడ్డారు. మహాత్మ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కార్యదర్శిగా సైతం పనిచేసిన ఆ అధికారి రాజకీయ ప్రేరేపిత ఉద్దేశాలకు అతీతంగా గ్రామ స్వరాజ్యం రావాల్సి ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ సేవలు అందించే విషయంలో ఈ చర్చలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలుస్తోంది. అన్నింటికంటే ముఖ?యంగా సచివాలయ వ్యవస్థల ఏర్పాటుతో ప్రజల దైనందిన జీవితంలో వచ్చిన గుణాత్మక మార్పు ఏమిటి , వాటి ఉపయోగాలు, ప్రభుత్వాల సేవల్లో ఎలాంటి అవరోధాలు లేకుండా నేరుగా అన్ని విభాగాల నుంచి పౌర సేవలు అందించడంలో ఎంత మేరకు సఫలం అవుతున్నాయనేది తేలాల్సి ఉందని ఆ అధికారి మే 7న జరిగిన చర్చలో పేర్కొన్నారు. దీనిపై ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన అధికారుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు సమాచారం.

## విజయవాడలో ఆర్కిటెక్చరల్, బిల్డింగ్ మెటీరియల్స్ ఎగ్జిబిషన్

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ అమరావతి రీజినల్ సెంటర్, అకార్ ఇన్ఫో మీడియా ప్రైవేట్ లిమిటెడ్ తమ మొట్టమొదటి మెగా ఈవెంట్ ఐఐఐడీ డిజైన్ కాన్ఫ్లుయెన్స్ అండ్ షోకేస్ ను ఈనెల ఏడు నుండి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. నగరంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ నందు ఈ ఆర్కిటెక్చరల్, బిల్డింగ్ మెటీరియల్స్ ఎగ్జిబిషన్ జరుగుతుందని ఐఐఐడీ అమరావతి సెంటర్ చైర్‌పర్సన్, ఈవెంట్ కన్వీనర్ బాలర్క థెర్లీ తెలిపారు. నగరంలోని మేనర్ ఫుడ్ ప్లాజాలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు




జరిగే ఈ కార్యక్రమంలో భారతదేశంలోని లెజెండరీ ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్లు డిజైన్ చర్చలు, ప్యానెల్ చర్చలను నిర్వహిస్తారని చెప్పారు. ఏకకాలంలో డిజైన్ షోకేస్, స్టూడెంట్ వర్క్‌షాప్‌లను కూడా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఐఐడీ అధ్యక్షుడిగా ఎన్నికైన జిగ్నేష్ మోదీ హాజరవుతారని, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ డిజైన్ షోకేస్ ప్రారంభోత్సవం చేస్తారు. ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితర ప్రముఖులు ప్రారంభోత్సవానికి హాజరవుతారని చెప్పారు. అకార్ ఇన్ఫో మీడియా మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ కమల్ ఖోఖానీ ఈ ఈవెంట్‌ను వినూత్నమైన, ప్రీమియర్ ఎగ్జిబిషన్‌ను హోస్ట్ చేయడంలో ఒకటిగా మారుతుందని తెలిపారు. ఈవెంట్‌కు ఐఐఎ, బీఎన్ఐ, క్రెడాయ్, నేరెడ్కో, ఇస్రా సంస్థలు మద్దతునిస్తున్నట్లు తెలిపారు.దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో డిజైన్ నిపుణులు కూడా ఈ మెగా ఈవెంట్‌కు హాజరుకానున్నారని అన్నారు. ఈ ప్రదర్శనకు ప్రవేశం పూర్తిగా ఉచితమని, హాజరైనవారు అనేక ఉత్పత్తులను అన్వేషించే అవకాశం ఉంటుందని థెర్లీ అన్నారు.

## ఘనంగారైతు దినోత్సవ వేడుకలు



విజయవాడ జులై 6 ప్రజాపాలన ప్రతినిధి: విజయ వాడ నగరంలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వ ర్యంలో మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించు కొని రైతు దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పాల్గొన్నారుఈ సందర్భంగా ఉదయ భాను మాట్లాడుతూ దివంగత వైయస్ రాజశేఖర్ రె డ్డి ఆయన ప్రతీ అడుగు రైతు కోసమే ప్రతీ ఆలోచన రైతు సంక్షేమం కోసమే అని అన్నారు.రైతును రాజు గా చూడాలన్న కాంక్షతో ఎన్నో సంక్షేమాభివృద్ధి కార్య క్రమాలు అమలుచేసి అందరి హృదయాలలో చెరగని ముద్రవేసుకున్నారు అన్నారు వ్యవసాయం దండగ కాదు పండుగ అని నిరూపించారు అని తెలిపారు.నే డు అదే బాటలో మన జగన్మోహన్ రెడ్డి రైతుల సం క్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. వైఎ స్సార్ రైతు భరోసా – పీఎం కిసాన్, రైతు భరోసా కేం ద్రాలు, వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలు, ఇన్ పు ట్ సబ్సిడీ,వైఎస్సార్ ఉచిత పంటల బీమా, వైఎస్సార్ యంత్ర సేవా పథకం వంటి పథకాలు ప్రవేశపెట్టి రైత న్నకు తోడుగా ఉన్నారన్నారు. రైతన్నలను సొసైటీలు ఎంతగానో ఆదుకుంటున్నాయని గత ప్రభుత్వంలో క న్నా నేడు సొసైటీలో ఎంతగానో మార్పులు వచ్చాయ ని అన్నారు.ఈ కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ, వ్యవసాయ మిషన్ చైర్మన్ నాగిరెడ్డి, బ్యాం కు డైరెక్టర్లు,మరియు జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయ కులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



చందర్లపాడు జూన్ 6 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ముప్పాళ్ళ గ్రామంలో జగనన్న సురక్ష క్యాంపులకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే జగన్మో హన్రావు హాజరైనారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆ యన మాట్లాడుతూసచివాలయాల వద్ద మండల స్థా యి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రత్యేక క్యాంపులలో అందే వినతులను అత్యంత వేగంగా ప రిష్కరించే ఉద్దేశంతో సురక్ష అమలు చేస్తున్నామ న్నారుఏ ఒక్కరూ మిగిలిపోకుండా అర్హులందరికీ వి విధ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చే లక్ష్యంతో పని చే స్తున్నామన్నారుగతంలోఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలచుట్టూ, ప్రభుత్వ అధికారుల చుట్టూ, జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగి లంచాలు ఇచ్చు కునే పరిస్థితి ఉండేదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి టిసి ముక్కపాటి నరసింహారావు, మునగాలపల్లి స ర్పంచ్ గంగూరిబాబు, చందర్లపాడు సర్పంచ్ కస్తాల పున్నమ్మ, సొసైటీ అధ్యక్షులు నల్లాని అయ్యన్న, రా యల జానకిరామయ్య, బుగ్గినేని సురేష్, ఎమ్మార్వో, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దంపింగ్ యార్డ్ ను తొలగించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన సిపిఐ



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 5 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంగా శివారు ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలని సిపిఐ అధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లో తే టి కి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ ఉండటం వలన దుర్వాసన రావడం తో స్కూలుకి వెళ్లే పిల్లలకు కాలేజీ విద్యార్థులకు చుట్టుపక్కల నివాసం ఉ ంటున్న నిర్వాహకులకు అనారోగ్యం గురవుతున్నారని అన్నారు. చుట్టుపక్కల ప్రజలు అందరూ ఇబ్బంది పడుతున్నారని , పారిశుద్ధ కార్మికులు డంపింగ్ యార్డ్ లోపలకు పోకుండా ఆ వాసన భరించలేక రోడ్డుపైనే చెత్తాచెదారాన్ని వేస్తున్నారని అన్నారు . టి డ్కో గృహాలు కొత్తగా నిర్మించడం జరిగిందని డంపింగ్ యార్డ్ ఉండటం వలన దుర్వాసన వస్తుందని ప్రజలు అక్కడ ఉండే పరిస్థితి లేదని అన్నారు. యాడ్ వైపు నుండి పట్టణం మొత్తం పొగ వ్యాప్తి చెంది దాని వలన రోడ్డుపై యాక్సిడెంట్లు జరుగుతున్నాయని అన్నారు .పలనాడు జిల్లా కలెక్టర్ ఈ విషయమై తక్షణమే చర్యలు తీసుకోవాలని నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ డంపింగ్ యార్డ్ తరలించే విషయమై తగు చర్యలు తీసుకొని ప్రమాదాల బారి నుంచి తప్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ కోరుతుంది. ఈ కార్యక్రమంలో చిట్యాల శ్రీనివాస్ రెడ్డి ,అవినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ వివరణ:

టి డ్కో గృహాల వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ విషయమై తమ దృష్టికి వచ్చిందని త్వరలో డంపింగ్ యార్డ్ ను తరలిస్తామని ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లేకుండా చేస్తామని కమిషనర్ తెలిపారు.

## ఈ - ఆటోలను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు




నందిగామ జూన్ 6 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో చె త్త రవాణాకు వినియోగించనున్న (ఎలక్ట్రికల్)ఈ –ఆ టోలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు బుధవారం ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని క్లీన్ ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చాలన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ధృడ సంకల్పమనిఅదే లక్ష్యంతో చిన్న మున్సిపాలిటీల్లోనూ చెత్త సేకరణకు పర్యావరణ హి తంగా ఉండే విద్యుత్తు ఆటోలను (ఈ%––%ఆటోలను) ప్రవేశపెట్టారన్నారు. తద్వారా ఆ మున్సిపాల్టి లకు ని ర్వహణ భారం కూడా తగ్గుతుందని తెలిపారు. జగ నన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఇప్పటికే రూ.72 కోట్లతో 123 మున్సిపాలిటీల్లో 40 లక్షల కుటుం బా లకు తడి, పొడి చెత్త సేకరణకు గాను వేర్వేరు రంగుల డబ్బాలను అందజేశామని గుర్తు చేశారు. పెద్ద, చిన్న మున్సిపాలిటీల్లో వీధులన్నీ శుభ్రంగా ఉండేలా ప్రభు త్వం చర్యలు చేపడుతుందని చెప్పారు. పారిశుధ్య సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు ముని సిపాలిటీలో ఇంటింటి చెత్త సేకరణ కోసం ఎలక్ట్రికల్ ఆటోలను వినియోగిస్తామన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సి పల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు దొంతి రెడ్డి దేవేందర్ రెడ్డి, సీ నియర్ నాయకులు చల్లా బ్రహ్మేశ్వరరావు, చిరు మా మిళ్ల చిన్ని, కౌన్సిల్ సభ్యులు పాకాలపాటి కిరణ్, తా నూరి రాము, షేక్ ఖాలిక్, మారం అమరయ్య, యాకు బ్ అలీ, గుడివాడ సాంబశివరావు, బాపట్ల సాంబ య్య, బండారు శేషు, మందా మరియమ్మ, కర్రి రవీం ద్ర, కో ఆప్షన్ సభ్యులు మన్నెం దాసు, షేక్ జాఫర్, పిల్లి జయరాజు తదితరులు పాల్గొన్నారు

## దేవస్థానం భూములు కౌలుకు బహిరంగ వేలం



వేదాద్రి జూన్ 6 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని వేదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దే వస్థానానికి సంబంధించిన భూములు కౌలుకు బహి రంగ వేలం జరుగుతున్నట్టుగా '5' బిట్లకు మొత్తం య.43.14 సెంట్లుకు ది.05-07-2023 న జగ్గయ్యపే ట గ్రూప్ టెంపుల్స్, కార్యనిర్వహణధి కారి, జయప్రకా ష్ బాబు పర్యవేక్షణలో దేవస్థాన కార్యాలయం నందు కౌలు బహిరంగ వేలము పాటలు నిర్వహించగా సద రు కౌలు భూములకు రు. 1,25,500/- లు ఆదాయం ము వచ్చిందని దేవస్థాన కార్యనిర్వహణాధి కారిణి హేమలత దేవి తెలియజేసారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలకు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండరు ప్రకటన నం.6-CWMLGDS-ET-2023-24, తేదీ: 03.07.2023 PUB/0726

భారత రాష్ట్రపతి తరపున, చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్/లాలాగూడ వారు టెండరు నం.6-CWMLGDS-ET-2023-24 పై ఇ-టెండర్లు కోరుతున్నారు. ముగింపు తేది 03.08.2023న 11.00 గం.కు. బిడ్డర్లు వారి ఒరిజినల్/సవరించిన బిడ్లను ముగింపు తేది మరియు సమయంలోగా మాత్రమే దాఖలు చేయవలసి ఉంటుంది. మాన్యువల్ ఆఫర్లు ఈ టెండరుపై అనుమతించబడవు, మరియు ఏదేని అట్టి మాన్యువల్ ఆఫర్ పరిశీలించబడదు. కాంట్రాక్టర్లు ఈ టెండరుపై టెండరు డాక్యుమెంట్ ధర మరియు బయానాను ఐఆర్ఈపిఎస్ పోర్టల్‌లో అందుబాటులోని ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే అనగా నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డ్,క్రెడిట్ కార్డ్ వగైరా వంటి వాటి ద్వారా మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్స్ చెక్, డిపాజిట్ రిసీట్, ఎఫ్‌డిఆర్ వంటి మాన్యువల్ చెల్లింపులు అనుమతించబడవు.

క్ర.సం.: 1 టెండరు నంబర్: 6-CWMLGDS-ET-2023-24, తేది: 03.07.2023. పని వివరణ: సికింద్రాబాద్, లాలాగూడ, క్యారేజ్ రిపేర్ వర్క్‌షాప్ వద్ద యాక్సిల్ బాక్స్ హౌజింగ్‌లో పెయింటింగ్ మరియు గ్రిట్ బ్లాస్టింగ్ ద్వారా క్లీనింగ్. సుమారు వ్యయం: రూ.: 84,16,800/- (రూపాయలు ఎనభై నాలుగు లక్షల పదహారు వేల ఎనిమిది వందలు మాత్రమే). బయానా: రూ.1,68,300/-(రూపాయలు ఒక లక్షా అరవై ఎనిమిది వేల మూడు వందలు మాత్రమే). పూర్తి చేయాల్సిన కాలం: 24 నెలలు. ముగింపు తేది : 03.08.2023, 11.00 గం.కు.

1. వెబ్‌సైట్ వివరాలు:www.ireps.gov.in.

2. పూర్తి టెండరు వివరాలు చూడగలిగే నోటీస్ బోర్డ్ ఉన్న ప్రదేశం: చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ, సికింద్రాబాద్-500017 వద్ద చూడవచ్చును.

తదుపరి టెండరు నిబంధనలు వివరాలు (టెండరు డాక్యుమెంట్లలో అభిప్రాయి) కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు మా వెబ్‌సైట్ https://www.ireps.gov.in ను చూడగలరు.

చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, సిడబ్ల్యూఎస్, లాలాగూడ, సికింద్రాబాద్

బహిరంగ ఇ-టెండరు ప్రకటన నం.: B/E.EGS/07/2023-24, తేది: 01-07-2023. PUB/0727

భారత రాష్ట్రపతి తరపున, దిగువ సంత కందారు దిగువ పనుల కొరకు దిగువ తెలిపిన తేదీన 15.00 గం.వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

1. B/E.29/I/EGS/15/23-24, పని పేరు: విజయవాడ డివిజన్‌లో యుజి కేబుల్స్ & ఇతర ఎక్విప్‌మెంట్‌కు ఎల్‌టి ఓహెచ్ లైన్స్ స్థాయి పెంపుదల. పూర్తి చేయాల్సిన కాలం: 06 నెలలు, టెండరు విలువ: 99,54,649/-, బయానా/బిడ్ సెక్యూరిటీ (రూ): 1,99,100/-, టెండరు డాక్యుమెంట్ ధర: లేదు, ముగింపు తేది : 24.07.2023.

1) కాబోరు టెండరుదారులు ఏదేని టెండరుకు ఏవేని మార్పులు/సవరణ గమనించుటకు టెండరు ముగింపు తేదీనకు ముందుగా వెబ్‌సైట్ "www.ireps.gov.in" ను దర్శించవలసిందిగా కోరబడుతున్నారు.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), విజయవాడ

సవరణ నం.1 తేది: 04.07.2023 PUB/0728

దిగువ టెండరు పనులు ఇండియన్ రైల్వేస్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ సిస్టమ్‌లో మార్పు చేయబడినవి. టెండరు వివరాలు ఇప్పటికే www.ireps.gov.in వద్ద మార్పు చేయబడినవి.

టెండరు నం.T-202324-GS-09 పై టెండరు దిగువ మార్పులతో చదువుకొనగలరు.

NIT శీర్షిక : నం.1 ఫీల్డ్ నేమ్: ప్రకటిత విలువ (ఐఎన్ఆర్). ప్రస్తుతం ఉన్న విలువ: రూ.5,63,10,612.08. సవరించబడిన విలువ: రూ.5,59,77,724.05

NIT శీర్షిక : నం.2 ఫీల్డ్ నేమ్: బయానా (ఐఎన్ఆర్). ప్రస్తుతం ఉన్న విలువ: రూ.4,31,600.00. సవరించబడిన విలువ: రూ. 4,29,900.00

NIT శీర్షిక : నం.3 ఫీల్డ్ నేమ్: పని పేరు: ప్రస్తుతం విలువ: ఎంఎంఆర్-ఎంయుఐ సెక్షన్: ఔరంగాబాద్ మరియు చికల్తానా స్టేషన్ల మధ్యన ఎల్‌సి నం.55 కాపలా కలిగిన దాని స్థానంలో కిమీ 117/6-7 వద్ద 2x5.50x3.50m (ట్విన్ బాక్స్ సెల్) ప్రీకాస్ట్ ఆర్‌సిసి బాక్స్‌గా ప్రతిపాదిత ఆర్‌యుబి వంతెన నం.135ఎ. సవరించబడిన విధంగా: ఎంఎంఆర్-ఎంయుఐ సెక్షన్: ఔరంగాబాద్ మరియు చికల్తానా స్టేషన్ల మధ్యన ఎల్‌సి నం.55 కాపలా కలిగిన దాని స్థానంలో కిమీ 117/6-7 వద్ద 2x5.50x3.50m (ట్విన్ బాక్స్ సెల్) ప్రీకాస్ట్ ఆర్‌సిసి బాక్స్‌గా ప్రతిపాదిత ఆర్‌యుబి వంతెన నం.135ఎ.

గమనిక: అన్ని ఇతర నియమనిబంధలలో ఎటువంటి మార్పు లేదు.

డిప్యూటీ చీఫ్ ఇంజినీర్/ గతి శక్తి/నాందేడ్

నం. NW/148/WIII/Tender Notice/2023-24, తేది : 28.06.2023 PUB/0729

టెండర్ వివరాలు ముందుగానే www.ireps.gov.in లో అప్‌లోడ్ చేయబడినవి.

క్ర.సం.1 టెండర్ నం.T-202324-2-030, అధికారం: Co.ord. టెండర్ విలువ రూ.లో :3,94,59,603.08, బయానా రూ.లో : 3,47,300.00, పూర్తి చేయు కాలం : పన్నెండు నెలలు, పని వివరణ : నాందేడ్ విభాగం: అకోలా జంక్షన్-పూర్ణ జంక్షన్ సెక్షన్ : కటా రోడ్-వసీం స్టేషన్ల మధ్యన కి.మీ.813/6-7, వద్ద కాపలా ఉన్న ఎల్‌సి.నం. 111కు బదులుగా పరిమిత ఎత్తులో సబ్-వే ఏర్పాటు. టెండర్ ఫారం ధర రూ.: 0,

క్ర.సం.2 టెండర్ నం.T-202324-2-031, అధికారం: Co.ord. టెండర్ విలువ రూ.లో :10,85,30,462.40, బయానా రూ.లో : 6,92,700.00, పూర్తి చేయు కాలం : పన్నెండు నెలలు, పని వివరణ : నాందేడ్ విభాగం: ముద్ఖేడ్ జంక్షన్ - పింపల్‌కుత్తి సెక్షన్ : SW-1) : ముద్ఖేడ్ జంక్షన్ - బింబరి స్టేషన్‌ల మధ్య కి.మీ.03/2-3, వద్ద కాపలా ఉన్న ఎల్‌సి.నం. 01కు బదులుగా పరిమిత ఎత్తులో సబ్-వే ఏర్పాటు. SW-2) : బింబరీ-బోకార్ స్టేషన్‌ల మధ్య కి.మీ.18/1-2, వద్ద కాపలా ఉన్న ఎల్‌సి.నం. 02కు బదులుగా పరిమిత ఎత్తులో సబ్-వే ఏర్పాటు. SW-3) : బోకర్ - హద్గావ్ రోడ్ స్టేషన్‌ల మధ్య కి.మీ.29/1-2, వద్ద కాపలా ఉన్న ఎల్‌సి.నం. 04కు బదులుగా పరిమిత ఎత్తులో సబ్-వే ఏర్పాటు. SW-4) : అంబరి- KSAE స్టేషన్‌ల మధ్య కి.మీ.138/2-3, వద్ద కాపలా ఉన్న ఎల్‌సి.నం. 19కు బదులుగా పరిమిత ఎత్తులో సబ్-వే ఏర్పాటు. టెండర్ ఫారం ధర రూ.: 0

క్ర.సం.1 టెండర్ నం.T-202324-2-030, పని యొక్క స్వారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చుకు) స్వారూప్యమైన పనికి నిర్వచనం : A3 : PSC Slab / PSCGirder / PSC Box యొక్క ప్రారంభం మరియు సిబ్బంది ప్రమేయంతో పని చేయు వంతెన లేదా పైప్ జాకింగ్ పద్ధతి / బాక్స్ పుషింగ్ ప్రమేయంతో బ్రిడ్జ్ యొక్క నిర్మాణంకు ఏదైనా సివిల్ ఇంజినీరింగ్ పనులు.

క్ర.సం.2 టెండర్ నం.T-202324-2-031, పని యొక్క స్వారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చుకు) స్వారూప్యమైన పనికి నిర్వచనం : A3 : PSC Slab / PSCGirder / PSC Box యొక్క ప్రారంభం మరియు సిబ్బంది ప్రమేయంతో పని చేయు వంతెన లేదా పైప్ జాకింగ్ పద్ధతి / బాక్స్ పుషింగ్ ప్రమేయంతో బ్రిడ్జ్ యొక్క నిర్మాణంకు ఏదైనా సివిల్ ఇంజినీరింగ్ పనులు.

పై టెండర్ 21.07.2023న 15.00 గం.లకు ముగుస్తుంది.

సీనియర్ డివిజినల్ ఇంజినీర్ / కో-ఆర్డినేషన్ A1017 / నాందేడ్

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.


## ఊరికే ఉంటే ఉద్యోగాలు రావు.. పోరాడి సాధించుకుందాం రండి

### ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని

పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 5 (ప్రజాపాలన ప్రతినిధి):రాష్ట్రంలో ఉన్న చదువుకున్న నిరుద్యోగులు ఊరకే ఉంటే ఉద్యోగాలు రావని పోరాడి సాధించుకుందాం రండిని అఖిలభారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్) పల్నాడు జిల్లా కన్వీనర్ జిల్లాలోని నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. జులై 06 తారీఖున ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పల్నాడు కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరుగుతున్నదని ఈ సందర్భంగా దానికి సంబంధించిన కరపత్రాలను స్థానిక సీపీఐ కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని అదేవిధంగా ప్రాథమిక పరీక్షలో అర్హత సాధించిన పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు వెంటనే ఫిజికల్



ఈవెంట్స్ నిర్వహించాలని, పశు సంవర్తక శాఖలో ఉన్న యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ ఉద్యోగాలు భర్తీ చేసి గ్రామ వార్డు సచివాలయంలో ఖాళీగా ఉన్న 20వేల ఉద్యోగాలు తో పాటు ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉ న్న రెండు లక్షల పైచిలుక ఉద్యోగాలు, ఇవ్వడంతోపాటు ప్రతి ఏటా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్ట్ లు భర్తీ చేయాలన్నారు , కళాశాలలో ,యూనివర్సిటీలో టీచింగ్ , నాన్ టీచింగ్ పోస్ట్ ల భర్తీ తదితర డిమాండ్ల సాధన కోసం ఈ ధర్నా నిర్వహిస్తున్నామని జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున యువత తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐవై ఎఫ్ నాయకులు నీరుడి ఆనంద్, సాయి, మణి,కాసా సురేష్ తదతరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జగనన్న సురక్ష కార్యక్రమం గండేపల్లిమండలం గ్రామంలో గ్రామ సర్పంచ్ కందుల చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగింది ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకుమరిన్ని సేవలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారని. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో పర్యటించి అన్ని రకాల సేవలు అందిస్తామన్నారు. కులధ్రువీకరణ,ఆదాయ, జనన,మరణ ధ్రువీకరణ పత్రాలతో పాటు ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమం వల్ల నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందన్నారు.జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలకి ఎవరైనా అర్హులైన లబ్ధిదారులు మిగిలిపోతే వారికీ కూడా ఈ సురక్ష కార్యక్రమం ద్వారా అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందుల చిట్టిబాబు , కందుల గోవింద చౌదరి, గండేపల్లి మండల జడ్పిటిసి పరిమిబాబు, గండేపల్లి మండలం ఎంపీపీ చనగళ్ల దొరబాబు.గండేపల్లి మండలం వైస్ ఎంపీపీ కుంచే రాజా, నీలాద్రిరావుపేట సర్పంచ్, ఉప్పలపాడు సర్పంచ్ గండేపల్లి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు గండేపల్లిమండల అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ తరంగిణి. విలేజ్ క్లినిక్ డాక్టర్ జయశ్రీ, సచివాలయ ఏఎన్ఎంలు, మంగ ,లక్ష్మి,ఆశ వర్కర్లు,గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన వీరబాబు యాదవ్



కాకినాడ ప్రజాపాలన ప్రతినిధి:ప్రత్తిపాడు నియోజకవర్గం,కత్తిపూడి గ్రామంలో దేవర వీరబాబు అనే నిరుపేద కుటుంబానికి ఉ ండడానికి ఇల్లు లేకపోవడం వల్ల దాతల సహాయంతో ఇల్లు నిర్మించడం జరుగుతుంది. ఈ విషయం కత్తిపూడి సురేష్ జాతీయ బీసీ సంక్షేమ సంఘ కాకినాడ జిల్లా అధ్యక్షుడు గొంప శివ కుమార్ కి తెలియజేయగా అయన గొప్ప మనసుతో వెంటనే ముందుకు వచ్చి వీరబాబు యాదవ్ కుటుంబానికి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ప్రతి ఒకరు ముందుకు వచ్చి వీరబాబు కుటుంబానికి ఎవరుకి తోచిన విధంగా వారు సహాయ సహకారాలు అందించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షులు గొంప శివకుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కిల్లాడి శ్రీను, కుండల శ్రీను,కుండల బాబ్జి, లికోన గంగాధర్, లిజాతీయ బీసీ సంక్షేమ సంఘంలి ప్రత్తిపాడు లిఅధ్యక్షులులి లిఇసరపు సురేష్‌లి, లినాగళ్ల శివనాగులి, కోటి ఉప్పి శివాజీ, శివదుర్గ యాదవ్, గొంప శివకుమార్ యువసేనలితదితరులు పాల్గొన్నారు

## స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ ఆశయాల సాధనకు కృషి చేస్తా: ఉంగరాల రాములు



ప్రజాపాలన జూలై 4 గోకవరం: గోకవరం మండలం రంప ఎర్రం పాలెం గ్రామంలో వంగవీటి మోహన్ రంగ విగ్రహం వద్ద కేకును కట్ చేసి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉంగరాల రాము మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. వంగవీటి మోహన్ రంగా మృతి చెంది 30 సంవత్సరాలు అయినప్పటికీ ప్రజానీకం ఆయనను మరువలేదని కొనియాడారు. మహానుభావుడు రంగా చూపిన ఈ మార్గం గొప్పదని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఆయన ఆదర్శనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం పెద్దబ్బులు, ఉంగరాల మణిరత్నం, సేలం కృష్ణార్జున, ఉంగరాల గణేష్, ఉంగరాల రాంపండు, కోన అరుణ్, గంట తేజ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## తమ సెపరేషన్ పై నిహారిక లేటెస్ట్ పోస్ట్.!



మెగా డాటర్, టాలీవుడ్ ప్రముఖ నటి అయినటువంటి నిహారిక కొణిదెల గత కొన్నాళ్ల కితమే చైతన్య జొన్నలగడ్డతో పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే లేటెస్ట్ గా వీరిద్దరూ విడిపోతున్నట్టుగా పలు వార్తలు అయితే సోషల్ మీడియాలో విరివిగా వైరల్ గా మారగా మరి ఈ వార్తలపై అయితే స్వయంగా నిహారిక నే స్పందించడం వైరల్ గా మారింది. తన ఇన్స్టాగ్రామ్ వేదికగా తాను చైతన్య ఇష్టపూర్వకంగా వేరు అవుతున్నట్టుగా తెలిపింది. అలాగే తనకి ఈ సమయంలో అండగా ఉన్న కుటుంబీకులు స్నేహితులకి అయితే ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అలాగే తమకి కాస్త ప్రైవసీని అంతా ఇవ్వాలని కోరుకుంటున్నాను అని తెలిపింది. సో మొత్తానికి అయితే ఈ గత కొన్ని రోజులు నుంచి ఉన్న ఊహాగానాలు నిహారిక సమాధానాన్ని సుస్పష్టంగా అందించింది.

## 'లైగర్' ఫ్లాప్ పై ఆనంద్ దేవరకొండ సంచలన వ్యాఖ్యలు!

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా పూరి జగన్నాధ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'లైగర్' పరాజయం గురించి తెలిసిందే. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన తొలి షోతోనే డిజాస్టర్ టాక్ ని మూటగట్టుకుని విమర్శల పాలైంది. ఈ సినిమా ఫ్లాప్ తో డిస్ట్రిబ్యూటర్లు తీవ్రంగా నష్టపోయారు. అటుపై రోడ్డెక్కడం..వాటిని భర్తీ చేయడానికి పూరి ముందుకు రావడం వంటి సన్నివేశాల్లో అప్పట్లో హాట్ టాపిక్ గా మారాయి. ఈ సినిమా ఫ్లాప్ గురించి ఇప్పటికే ఎవరి అభిప్రాయాలు వారు వెల్లడించారు. తాజాగా విజయ్ దేవరకొండ తమ్ముడు..నటుడు ఆనంద్ దేవరకొండ బేబి సినిమా ప్రమోషన్ లో భాగంగా 'లైగర్' ని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. ఆవేంటో ఆయన మాట్లోనే.. అన్న కరిష్మా లుక్స్ మాత్రమే కాదు.. ఆయన డైలాగ్ డెలివరీ.. వాయిస్ను ఎక్కువ మంది ఇష్టపడతారు. ప్రేమిస్తారు. 'పెళ్లిచూపులు' నుంచి ఒక డిఫరెంట్ వాయిస్ ఇండస్ట్రీలో వినిపించింది. ఆ వాయిస్ జనాలకి కనెక్ట్ అయింది. అలాంటిది ఆయనతో 'లైగర్' సినిమాలో నత్తితో మాట్లాడించడం అనేది మైనస్. ఇదే అంశం ఎక్కువ మంది అభిమానుల నుంచి వినిపించింది. ప్రాపర్ క్యారెక్టర్ డిజైన్ చేసుంటే సినిమా కూడా డిఫరెంట్గా ఉండేది. 'లైగర్' కోసం అన్న ఫిజికల్ గా..మెంటల్ గా చాలా కష్టపడ్డాడు. ఆసినిమా రెండేళ్ల శ్రమ. నా సినిమాలు ఫెయిలైనా? పాయింట్ ఔట్ చేసి నువ్వు ఎఫర్ట్ పెట్టలేదు కాబట్టి సినిమా పోయింది అని అన్న ఎప్పుడూ అనలేదు. తనలో ఆ గొప్ప క్వాలిటీ తనని చూసే నేర్చుకున్నాను. ఇలాంటి విషయాలు ఎన్నో అన్నని చూసి నేర్చుకోవాలి. 'లైగర్' మార్నింగ్ షో తోనే రిజల్ట్ తెలిసిపోయింది. ఇలా సినిమా పోయినప్పుడు కొందరు జనాలకి ఎలాగైనా ఎక్కించాలని చూస్తారు. కానీ అన్న మాత్రం వెంటనే 'ఖుషి' షూట్లో బిజీ అయిపోయాడు. ఆ రోజు ఒక్కడే కూర్చుని బాధపడొచ్చు. కానీ తాను అలా చేయకుండా మూవ్ ఆన్ అయ్యాడు. రెండు గంటలు జిమ్లో స్పెండ్ చేశాడు. ఎందుకంటే ఫిజికల్ ఎఫర్ట్ పెడితే మన మైండ్ కూడా ఫ్రీ అవుతుంది. అంత ఎఫెర్ట్ పెట్టే మనిషి విజయ్ అన్న' అని అన్నాడు.



## మిస్ ఫైర్ అయ్యిన "స్పై" రిలీజ్ పై నిఖిల్ ప్రెస్ నోట్.!



టాలీవుడ్ యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ హీరోగా ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా దర్శకుడు గ్యారీ బి హెచ్ తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రం "స్పై" కోసం తెలిసిందే. మరి పాన్ ఇండియా రిలీజ్ చిత్రంగా ప్లాన్ చేసిన ఈ చిత్రం ఫైనల్ గా అయితే ఒక్క తెలుగులో మాత్రమే రిలీజ్ అయ్యింది. మరి మొదటి నుంచి కూడా పాన్ ఇండియా రిలీజ్ చిత్రంగా చెప్పి లాస్ట్ మినిట్ లో ఇలా చేయడంతో నిఖిల్ దీనిపై లేటెస్ట్ గా ప్రెస్ నోట్ ని అయితే రిలీజ్ చేసాడు. స్పై చిత్రాన్ని ఒక ప్రాపర్ పాన్ ఇండియా సినిమాగా రిలీజ్ చేయనుందుకు హిందీ సహా ఇతర భాషలు ఆడియెన్స్ కి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను అని. యూఎస్ లో కూడా ప్రీమియర్స్ కి కంటెంట్ డిలే అవ్వడంతో అక్కడ ప్రీమియర్స్ కూడా ఆగిపోయాయి అందుకు క్షమాపణలు తెలుపుతున్నాను అని అయితే ఇక నుంచి రానున్న నెక్స్ట్ సినిమాలకి అయితే ఇలా జరగదు. ఖచ్చితంగా అన్నీ ప్రాపర్ ప్లానింగ్ తో రిలీజ్ చేస్తామని ప్రామిస్ ఇచ్చాడు. ఇక అలాగే ఫైనల్ గా తనపై ఇంత ప్రేమ చూపిస్తున్న తెలుగు ఆడియెన్స్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ బెస్ట్ క్వాలిటీ ఉన్న చిత్రాలని ఇక అందిస్తాను అని నిఖిల్ ఈ ప్రెస్ నోట్ ద్వారా అయితే తెలియజేసాడు.

## '2018' దర్శకుడు జూడ్ ఆంథనీ జోసెఫ్ తో ఒక భారీ సినిమా!

తమిళంతో పాటు పలు భాషల్లో వరుసగా భారీ బడ్జెట్ సినిమాలను నిర్మిస్తూ ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్న నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ వారు కొత్త సినిమాకు రెడీ అయ్యారు. మలయాళ సూపర్ హిట్ మూవీ '2018' దర్శకుడు జూడ్ ఆంథనీ జోసెఫ్ తో ఒక భారీ సినిమాను లైకా వారు ప్లాన్ చేస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. కేరళ రాష్ట్రంలో 2018 లో భారీగా వరదలు వచ్చి.. వేలాది మంది నిరాశ్రయులు అయ్యారు. ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పటి సంఘటనల ఆధారంగా.. అప్పుడు జనాల యొక్క మానసిక పరిస్థితి ఆధారంగా '2018' సినిమాను రూపొందించారు. చిన్న సినిమా గా రూపొందిన ఆ



సినిమా చాలా తక్కువ సమయంలోనే ఏకంగా వంద కోట్ల వసూళ్లు రాబట్టింది. తెలుగు తో పాటు ఇతర భాషల్లో కూడా డబ్ అయ్యి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. చిన్న సినిమాగా విడుదల అయ్యి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న '2018' దర్శకుడు మోస్ట్ వాంటెడ్ గా మారాడు. విభిన్నమైన ఎమోషన్స్ తో ఆ సినిమాను రూపొందించిన దర్శకుడు జూడ్ ఆంథనీ జోసెఫ్ తో లైకా వారి సినిమా మొదలు కాబోతుంది. 2018 సినిమా వంటి విభిన్నమైన కాన్సెప్ట్ తో మరోసారి పాన్ ఇండియా ప్రేక్షకులను మెస్మ రైజ్ చేసేందుకు గాను దర్శకుడు ఆంథనీ జోసెఫ్ తో జత కట్టామని లైకా ప్రొడక్షన్స్ ప్రతినిధులు పేర్కొన్నారు. మరో అద్భుతమైన సినిమా జూడ్ నుండి వస్తుందని ప్రతి ఒక్కరు నమ్మకంగా ఉన్నారు.

## "సామజవరగమన" పై అల్లు అర్జున్ ప్రశంసలు!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తాజాగా శ్రీ విష్ణు ప్రధాన పాత్రలో నటించిన సామజవరగమన చిత్రాన్ని చూశారు. ఈ చిత్రం పై తన అభిప్రాయాన్ని వెల్లడించారు బన్నీ. సినిమా ను బాగా ఎంజాయ్ చేశా అని, చాలా రోజుల తర్వాత తెలుగు ఫ్యామిలీ ఎంటర్టైనర్ వచ్చింది అని ప్రశంసల వర్షం కురిపించారు. డైరెక్టర్ రామ్ అబ్బరాజు చాలా బాగా రాశారు అని, సినిమాను బాగా హ్యాండిల్ చేశారు అని తెలిపారు. హీరో శ్రీ విష్ణు శో ను బాగా నడిపినట్లు తెలిపారు. నరేష్, వెన్నెల కిషోర్, హీరోయిన్ రెబా మోనికా లది గ్రేట్ సపోర్ట్ అని అన్నారు. టెక్నిషియన్స్, ప్రొడ్యూసర్స్ కు టీమ్ అందరికీ కూడా కంగ్రాట్స్ తెలిపారు. ఇది వంద శాతం తెలుగు ఎంటర్ టైన్మెంట్ అని అన్నారు. బన్నీ చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది.



## మూడేళ్ల తర్వాత మళ్లీ జేడీ థియేటర్లో!



జేడీ చక్రవర్తి అలియాస్ గెడ్డం జేడీ గురించి పరిచయం అవసరం లేదు. టాలీవుడ్ తో పాటు బాలీవుడ్ లోనూ సత్తా చాటిన నటుడు. మాలీవుడ్..కన్నడ సినిమాలు చేసారు. నటుడిగా.. విలన్గా.. హీరోగా వైవిధ్యభరి తమైన పాత్రలతో ప్రేక్షకుల గుండెల్లో చోటు సంపాదించారు. 'శివ' నుంచి మొదలైన ఆయన ప్రస్తానం 'హిప్పీ' వరకూ దిగ్విజయంగా కొనసాగింది. 'మనీ'.. 'రక్షణ'.. 'వన్ బై టూ'.. 'అనగనగా ఒక రోజు'..' గులాబీ'.. 'బొంబాయి ప్రియుడు'.. 'ఎగిరే పావురమా'..' సత్య'.. 'ప్రేమకు వేళాయెరా' లాంటి ఎన్నో హిట్ సినిమాల్లో నటించారు. అయితే సెకెండ్ ఇన్నింగ్స్ లో మాత్రం బిజీ నటుడిగా మారలేకపోయారు. ప్రతిభావంతుడైనా జేడీ చేతిలో సినిమాలు లేకపోవడం అభిమానుల్లో ఇప్పటికీ చర్చనీయాంశమే. ఎంత మంది నటులొచ్చినా! జేడీ ని మ్యాచ్ చేసే నటుడు లేడు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అతనికంటూ ప్రత్యేకమైన ఇమేజ్.. ఐడెంటిటీ ఉన్న నటుడు. తాజాగా మూడేళ్ల గ్యాప్ తర్వాత ఇద్దరు అనే ఓ సినిమాలో నటిస్తున్నారు. అర్జున్ సర్జా..రాధికా కుమార్ స్వామి..జేడీ..ఫైజల్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న చిత్రమిది. ఇందులో జేడీ ఛాలెంజింగ్ రోల్ పోషిస్తున్నాడు. సినిమాలో హీరో ఎవరు? విలన్ ఎవరు? అన్నది చివరి వరకూ ఓ సస్పెన్స్ తో కథని నడిపిస్తున్నట్లు తెలిపారు. అర్జున్...జేడీ ఇద్దరు ఇద్దరే అన్నట్లుగా సినిమా ఉంటుందని దర్శక-నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. దీన్ని బట్టి జేడీకి చాలా కాలం తర్వాత మంచి రోల్ పడినట్లు తెలుస్తోంది. మరి ఈ సినిమా జేడీని బిజీ నటుడిగా మారుస్తుందేమో చూడాలి. జేడీ కూడా వర్మ స్కూల్ నుంచి వచ్చిన సంగతి తెలిసిందే. నటుడిగా సత్తా చాటిన తర్వాత దర్శకుడిగా గురువు దారిలో నడిచే ప్రయత్నం చేసారు. కొన్ని సినిమాలు తెరకెక్కించారు. కానీ దర్శకుడిగా అంత బిజీ కాలేదు. అలాగే అప్పుడప్పుడు టీవీ షోల్లోనూ గెస్ట్ గా కనిపిస్తున్నారు.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/ 25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.